# దేవుని నమ్ముచున్నాము

నాలుగవ పాఠము

## దేవుని ప్రణాళిక మరియు కార్యములు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........................................................................................... 1
దేవుని ప్రణాళిక ........................................................................................... 2
బైబిలు దృష్టికోణములు ........................................................................................... 2
దైవిక అంతర్ వ్యాప్తి ........................................................................................... 3
దైవిక స్వతంత్ర శ్రేష్టత ........................................................................................... 6
వేదాంతశాస్త్ర స్థానములు ........................................................................................... 9
తీవ్ర దృక్పథములు ........................................................................................... 9
మధ్యేవాద దృక్పథములు ........................................................................................... 13
దేవుని కార్యములు ........................................................................................... 18
సృష్టి ........................................................................................... 19
అదృశ్యమైన కోణములు ........................................................................................... 21
దృశ్యమైన కోణములు ........................................................................................... 24
దైవకృతము ........................................................................................... 26
రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యత ........................................................................................... 27
దేవుడు మరియు రెండవ కారకములు ........................................................................................... 31
ముగింపు ........................................................................................... 35



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఉపోద్ఘాతము

జీవితములో ఏదో ఒక సమయములో, భవిష్యత్తును గూర్చి, జీవితములో సాధించవలసిన విషయములను గూర్చి మనమంతా గొప్ప ప్రణాళికలను రూపించియుంటాము. తమ జీవితముల కొరకు గొప్ప విషయములు వేచియున్నవని చిన్న పిల్లలు చాలా సార్లు ఊహించుకుంటారు. యౌవనులు తమ కొరకు ఘనమైన లక్ష్యములను కలిగియుంటారు. అయితే మనము పెద్దవారమైయ్యే కొలది, మనము కొన్ని ప్రణాళికలను నెరవేర్చుకొనుటలో సఫలీకృతులమవుతాము కాని, అన్నిటిని పొందుకోలేము అని మనకు స్పష్టమవుతుంది. చివరి విశ్లేషణలో, మనము చేయాలనుకున్న ప్రతిదానిని చేయు ముందుచూపుగాని సామర్థ్యముగాని మనకు లేదు. అవును, అనేక విధాలుగా, దేవుని విషయములో మాత్రం దీని వ్యతిరేకము నిజము. దేవుడు ప్రణాళిక కలిగియున్నాడని బైబిలు బయలుపరుస్తుంది. అయితే మీరు, నేను చేయు ప్రణాళికలకు భిన్నముగా, దేవుని ప్రణాళికలు ఎన్నడును విఫలమవ్వవు. చివరి విశ్లేషణలో, ఆయన చేయదగిన ప్రతిదానిని సాధించే ముందుచూపు మరియు సామర్థ్యము ఆయనకు కలదు.

*దేవుని నమ్ముచున్నాము* అనే మన పాఠ్యక్రమములో ఇది నాల్గవ పాఠం. ఈ పాఠ్య క్రమములో మనము క్రమబద్ధ వేదాంతశాస్త్రములో దేవుని సిద్ధాంతమును, లేక దేవుని గూర్చిన వేదాంతశాస్త్రమును గూర్చి నేర్చుకొనుచున్నాము. ఈ పాఠమునకు మనము, "దేవుని ప్రణాళిక మరియు కార్యములు" అని పేరు పెట్టాము. ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని ప్రణాళికను మరియు ఆయన తన ప్రణాళికను నెరవేర్చు కార్యములను గూర్చి ఎలా నేర్చుకుంటారో మనము చూద్దాము.

మీకు జ్ఞాపకమున్నట్లయితే, మునుపటి పాఠములలో మనము దేవుని గుణముల మీద దృష్టి పెట్టాము. గ్రీకు తత్వముల ప్రభావములో, పితరుల కాలములోని మరియు మధ్యకాలిక వేదాంతవేత్తలు దేవుని సారములోని పూర్ణతలను గుర్తించుటకు మరియు వివరించుటకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు. మరియు శతాబ్దముల తరబడి ఎక్కువ మంది ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతవేత్తలు కూడా ఇదే చేశారు. అయితే దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము యొక్క గురి దేవుని గుణములు మాత్రమే కాదు. దేవుని సిద్ధాంతము దేవుని ప్రణాళిక మరియు ఆయన తన ప్రణాళికను పూర్తిచేయు విధము మీద ఎక్కువ ఆసక్తిని చూపుతుంది.

దేవుని ప్రణాళిక మరియు కార్యములు అను మన పాఠం రెండు ముఖ్య భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, దేవుని ప్రణాళికను గూర్చి లేఖనముల బోధను మనము చూద్దాము. మరియు రెండవదిగా, మనము దేవుని కార్యములను చూద్దాము. మొదటిగా దేవుని ప్రణాళిక యొక్క అర్థముతో ఆరంభించుదాము.




వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# దేవుని ప్రణాళిక

ఈ పాఠ్యక్రమములో మనము చూచినట్లుగా, మనము ఉపయోగించు రకరకముల పదములతో పాటు, దేవుని గుణములను గూర్చి ఇవాంజెలికల్ క్రైస్తవులు అనేక సాధారణ నమ్మకములను కలిగియుండిరి. అయితే దేవుని ప్రణాళిక విషయములో మాత్రం మనము ఈ విధముగా చెప్పలేము. ఈ అంశము ఎంతో విభజనలతో కూడినది ఎందుకనగా ఇది వివాదాస్పద విషయములైన దైవిక ముందు జ్ఞానము మరియు ముందుగా నిర్ణయించుకొనుట వంటి వాటిని గూర్చి మాట్లాడుతుంది. శతాబ్దములుగా ప్రావీణ్యులైన వేదాంతవేత్తలు ఈ అంశముల మీద వేర్వేరు దృక్పథములను కలిగియుండిరి. మరియు వాటిని గూర్చి మనము ఒక సంపూర్ణ సమ్మతిని కలిగియుండుట సాధ్యమైన పని కాదు. కాబట్టి, వివిధ ఇవాంజెలికల్ గుంపుల మధ్య పరస్పర అవగాహన మరియు గౌరవము కలుగు విధముగా మనకు వీలైనంత విధముగా చర్చించుట ఈ పాఠంలో మన ఉద్దేశమైయున్నది.

ఈ లక్ష్యమును చేధించుటకు, దేవుని ప్రణాళికను మనము రెండు దశలలో చూద్దాము. మొదటిగా, ఈ అంశము మీద బైబిలు దృక్కోణములను మనము చూద్దాము — దేవుని ప్రణాళిక, లేక ప్రణాళికలను గూర్చి లేఖనములు ఏమి చెబుతున్నాయి. మరియు రెండవదిగా, ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య అనేక వేదాంతశాస్త్ర స్థాయిలను అభివృద్ధి చేయు విధముగా ఈ దృక్పథములు ఎలా చేశాయో మనము గమనించుదాము. దేవుని ప్రణాళికను గూర్చి బైబిలు దృక్కోణముతో ఆరంభించుదాము.

## బైబిలు దృష్టికోణములు

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, "ప్రణాళిక," "శాసనం" మరియు "దేవుని శాసనములు" వంటి వ్యక్తీకరణములకు తరచుగా ఒక విశేషమైన, స్థిరమైన, మరియు సాంకేతికమైన అర్థములు ఉండేవి. అయితే లేఖనములు ఇదే వేదాంతశాస్త్ర భావనకు అనుబంధముగా ఉన్న అనేక హెబ్రీ మరియు గ్రీకు పదములను అనేక విధములుగా ఉపయోగిస్తున్నాయి. అవి దేవుని ప్రణాళిక లేక ప్రణాళికలను గూర్చి సూటిగా మాట్లాడుతున్నాయి, కాని అవి ఆయన ఉద్దేశము, ఆయన సలహా లేక శాసనములు, ఆయన చిత్తము మరియు సొంత చిత్తమును కూడా సంబోధిస్తాయి. వీటికి అనుబంధమైన పాత నిబంధన హెబ్రీ పదముల కుటుంబములు మన మనస్సులో ఉన్నాయి: *చసవ్* (חָשַׁב) ఇది సాధారణంగా "ఆలోచన చేయుట," "ప్రణాళిక వేయుట," లేక "నిర్ధారించుట" అని అనువదించబడుతుంది; *జమమ్* (זָמַם) సాధారణంగా "ఉద్దేశించుట" లేక "ప్రణాళిక" వేయుట అని అనువదింపబడుతుంది; *యాట్స్* (יָעַץ), అనగా "సలహా ఇచ్చుట" లేక "శాసించుట"; *రాట్సోన్* (רָצוֹן), అనగా "ఇష్టమైన," లేక "అనుకూలమైన"; మరియు *చపెట్స్* (חָפֵץ) కూడా "ఇష్టమైన" అని అనువదించబడుతుంది. మనము క్రొత్త నిబంధన గ్రీకు పదములను కూడా జోడించాలి: *బౌలె* (βουλή), చాలాసార్లు "ఉద్దేశము," "సలహా" "ఆజ్ఞ" లేక "చిత్తము" అని అనువదించబడుతుంది; *ప్రోథేసిస్* (πρόθεσις), "ఉద్దేశము" లేక "ప్రణాళిక" అని అనువదించబడుతుంది; *తెలేమ* (θέλημα) అనగా "చిత్తము" లేక "ఆశ," మరియు *యుడోకియా* (εὐδοκία), "ఆహ్లాదము" అని అనువదించబడుతుంది.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో పరిభాషిక పదములు ఉపయోగింపబడిన విధానములకు భిన్నముగా, వీటికి మరియు బైబిలులోని ఇలాంటి ఇతర వ్యక్తీకరణములకు స్పష్టమైన, స్థిరమైన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అర్థములు ఉండవు. ఈ పాఠ్యక్రమములో మనము అనేక మార్లు చెప్పినట్లుగా, వేర్వేరు భావనలను ఎత్తి చూపుటకు లేఖనములు తరచుగా ఒకే రకమైన పదజాలములను ఉపయోగిస్తాయి మరియు ఒకే రకమైన భావనలను ఎత్తి చూపుటకు అవి వేర్వేరు పదజాలములను ఉపయోగిస్తాయి. వాస్తవానికి, వీటి అర్థములు మరియు దగ్గర సంబంధము కలిగిన ఇతర హెబ్రీ మరియు గ్రీకు పదముల అర్థములు లేఖనములో చాలా సార్లు ఒకే విధముగా ఉన్నట్లు ఉంటాయి. అవి ఒకదానితో ఒకటి పలు మిశ్రమాలలో ఉపయోగించబడతాయి మరియు కొన్ని సార్లు అవి మార్చి మార్చి ఉపయోగించబడతాయి. కాబట్టి, మనము ముందు చూడబోవుచున్నట్లు, దేవుని ప్రణాళికకు సంబంధించిన బైబిలు పదముల యొక్క అర్థములు వేర్వేరు లేఖన భాగములలో వేర్వేరు విధములుగా ఉంటాయి.

దేవుని ప్రణాళిక యొక్క బైబిలు దృక్పథములను మనము నేర్చుకొనుటకు ప్రయత్నించుచుండగా దీనిని క్రోడీకరించుటకు అనేక మార్గములు ఉన్నాయి. అయితే సులభముగా ఉండుట కొరకు, మనము మునుపటి పాఠంలో చర్చించిన రెండు విషయముల మీద మాత్రమే మన దృష్టిని నిలుపుదాము. తరువాత దేవుని స్వతంత్ర శ్రేష్టతతో అనుబంధములో దేవుని ప్రణాళికను గూర్చి లేఖనములు ఏమి బోధిస్తున్నాయో మనము చూద్దాము. దేవుని ప్రణాళిక మరియు ఆయన అంతర్ వ్యాప్తిని గూర్చి బైబిలు ఏమి బోధిస్తుందో మొదట చూద్దాము.

## దైవిక అంతర్ వ్యాప్తి

> పాత నిబంధనలో, ఆదాము హవ్వలతో దేవుడు తోటలో నడిచేవాడని మీకు తెలుసా. అక్కడ అంతర్ వ్యాప్తి ఉన్నది; ఆయన సృష్టితోను ఆయన ప్రజలతోను అనుబంధము కలిగియుండుటలో భాగంగా దేవుడు సాన్నిహిత్యము మరియు దగ్గర సంబంధమును కలిగియుండాలని ఆశించాడు. పాపము ఖచ్చితముగా దాని మీద ప్రభావము చూపింది. అంటే దీని అర్థము దేవుడు వెంటనే మాయమైపోయాడని కాదు. ఉదాహరణకు, ఆయన ప్రజల కొరకు దేవుడు ప్రత్యక్ష గుడారమును నియమించాడని పాత నిబంధన అంతటిలో మనము చూస్తాము. కాబట్టి, అంతర్ వ్యాప్తి అనగా ఆయన ప్రజలకు, ఆయన సృష్టికి సాన్నిహిత్యముగా దేవుని సన్నిధి ఉండుట… క్రొత్త నిబంధనలో దానిని మనము శరీరధారియగుట అను పదములో చూస్తాము — యోహాను 1:14: "వాక్యము శరీరధారియై మన మధ్యన నివసించెను." కాబట్టి, ఆయన సృష్టిలోను, ఆయన ప్రజలతోను ఉండుట దేవుని చిత్తమైయున్నది… ప్రత్యక్ష గుడారములో ఆయన ప్రజలతో నివసించుట ఆయన ఆశయైయున్నది. క్రీస్తు శరీరధారియగుటలో ఆయన ప్రజలతో ఉండాలనే ఆయన ఆశ కనబడుతుంది. ఆయన మనతో ఉండాలని కోరుతున్నాడు; ఆయన సృష్టితో ఉండాలని, మనకు దగ్గరగా ఉండాలని ఆయన కోరుచున్నాడు.
>
> — డా. స్కాట్ మనోర్

ఇతర పాఠములలో, దేవుడు స్వయం శ్రేష్టత మరియు అంతర్ వ్యాప్తి రెండూ కలిగియున్నాడను దైవిక మర్మమును ఉద్ఘాటించుట ఎంత ప్రాముఖ్యమో మనము నేర్చుకున్నాము. సృష్టిలోని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పరిమితులన్నిటిపైన ఆయన స్వతంత్ర శ్రేష్టత కలిగియున్నాడు ఎందుకంటే ఆయన అమితమైనవాడు, నిత్యుడు మరియు మార్పులేనివాడు. అంటే దీని అర్థము దేవుడు సృష్టి నుండి సంబంధము లేకుండా లేక పట్టించుకోకుండా ఉన్నాడని కాదు. బదులుగా, దేవుడు అంతర్ వ్యాప్తి కలిగియున్నాడని కూడా బైబిలు బోధిస్తుంది. ఆయన తన మితమైన, తాత్కాలికమైన మరియు మార్పు చెందు సృష్టిలో పూర్తిగా పాలుపంచుకుంటాడు. మరియు మనము లేఖనములను సమీక్షించినప్పుడు, ఆయన స్వతంత్ర శ్రేష్టత మరియు ఆయన అంతర్ వ్యాప్తి వెలుగులో దేవుని ప్రణాళికను గూర్చి బైబిలు రచయితలు మాట్లాడారని చూచుట అంత కష్టము కాదు.

దేవుని ప్రణాళిక మరియు ఆయన స్వతంత్ర శ్రేష్టతను గూర్చి లేఖనములు ఏమి చెబుతున్నాయో తరువాత చూద్దాము. కాని ప్రస్తుతానికి, సృష్టితో ఆయన అంతర్ వ్యాప్తి పాలుపంపుల కోణముగా దేవుని ప్రణాళిక మీద దృష్టిపెట్టు కొన్ని లేఖన భాగములను చూద్దాము. యిర్మీయా 18:7-8లో, దేవుడు ఇలా చెప్పాడు:

> దాని పెల్లగింతుననియు, విరుగగొట్టుదుననియు, నశింపజేయుదుననియు ఏదోయొక జనమును గూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పియుండగా ఏ జనమునుగూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనముచేయుట మానినయెడల నేను వారికి చేయ నుద్దేశించిన కీడునుగూర్చి సంతాపపడుదును (యిర్మీయా 18:7-8)

ఈ వచనములలో, దేవుడు తాను *"ప్రణాళిక"* వేసిన ఒక విషయమును గూర్చి హెబ్రీ క్రియా రూపమైన చషావ్ (חשב) అను పదము ద్వారా మాట్లాడాడు, దాని అర్థము "ఆలోచన చేయుట," "ప్రణాళిక వేయుట," లేక "నిర్ధారణ చేయుట." ఇప్పుడు, దేవుడు "ప్రణాళిక" కలిగియున్నాడని క్రైస్తవులు విన్నప్పుడు చాలా సార్లు, దేవుడు ఆది నుండి నిర్ణయించుకున్న విషయమును గూర్చి బైబిలు మాట్లాడుతుంది అని వారు స్వాభావికముగా ఊహించుకుంటారు. అయితే దేవుడు ఈ విధముగా ప్రణాళిక చేశాడని ఈ వాక్య భాగము మాట్లాడుట లేదు. భిన్నముగా, ఈ దేవుని ప్రణాళిక సృష్టిలో ఆయన అంతర్ వ్యాప్తి పాలుపంపుల ద్వారా ఇవ్వబడినది. "ఒక దేశము లేక రాజ్యము" యొక్క అవిధేయతకు స్పందనగా అది "ప్రకటించబడింది." అట్టి దేశము "పెల్లగించబడుట, విరుగగొట్టబడుట మరియు నశింపజేయుట" దేవుని ప్రణాళికయైయున్నది. మరియు దీని కంటే ఎక్కువగా, ఈ ప్రణాళిక మారగలదు అని దేవుడు స్పష్టముగా ప్రకటించాడు. ఇక్కడ మనము చదువుతున్నట్టు, "నేను చెప్పియుండగా ఏ జనమునుగూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనముచేయుట మానినయెడల నేను వారికి చేయ నుద్దేశించిన కీడును గూర్చి సంతాపపడుదును." దేవుడు అట్టి అనేక చారిత్రిక ప్రణాళికలను, అనగా ఆయన తన సృష్టిలో పాలుపంచుకొనుచుండగా వచ్చి పోవు ప్రణాళికలను స్థాపిస్తాడని లేఖనములు తరచుగా చెబుతాయి. వీటి వలెనె, దేవుని "ఉద్దేశము"ను గూర్చి లూకా 7:30 మాట్లాడు విధానమును వినండి:

> పరిసయ్యులును ధర్మశాస్త్రోపదేశకులును అతనిచేత బాప్తిస్మము పొందక, తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి (లూకా 7:30).

ఇక్కడ మనము చూస్తున్నట్లుగా, ఈ వచనము దేవుని "ఉద్దేశము"ను సంబోధిస్తుంది మరియు గ్రీకు పదమైన *బౌలె* (βουλή)ను ఉపయోగిస్తుంది, దాని అర్థము "ఉద్దేశము," "సలహా," "శాసనం" లేక "చిత్తము." కాని, ఈ వాక్య భాగంలో కనిపించు దేవుని "ఉద్దేశము," "సలహా," "శాసనం" లేక "చిత్తము" దేవుని స్వతంత్ర శ్రేష్టతతో గాక, దేవుని అంతర్ వ్యాప్తితో స్పష్టముగా అనుబంధము కలిగియున్నది. పరిసయ్యులు మరియు ధర్మశాస్త్ర నిపుణులు యోహాను ద్వారా బాప్తిస్మము పొందుటకు పిలువబడగా ఒక ప్రత్యేకమైన చారిత్రిక సందర్భములో నుండి దైవిక ఉద్దేశము పుట్టుకొచ్చింది. మరియు ఈ శాసనమునకు విధేయులగుటకు వారు నిరాకరించినప్పుడు ఈ ఉద్దేశము "తిరస్కరించబడింది." అపొస్తలుడైన పౌలు దేవుని "చిత్తము"ను గూర్చి ఈ విధముగా చెప్పిన, 1 థెస్స. 5:18ని ఒకసారి చూడండి:

> ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము (1 థెస్స. 5:18).

తెలెమే (θέλημα) అను గ్రీకు పదమును ఉపయోగిస్తూ పౌలు ఇక్కడ దేవుని "చిత్తము"ను సంబోధించాడు. అయితే మరొక సారి గమనించండి, ఈ వచనము దేవుని స్వతంత్ర శ్రేష్టత వైపుకు మొగ్గుచూపుట లేదు. బదులుగా, ఈ వాక్య భాగంలో, పౌలు ఇచ్చిన విశేష హెచ్చరిక దేవుని చిత్తమైయున్నది: "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి."

వేదాంతవేత్తలు ఈ విధమైన బైబిలు హెచ్చరికలను "సూచిత" దేవుని చిత్తము, లేక దేవుడు "సూచించు" ఆజ్ఞలు అని పిలుస్తారు. బైబిలు చరిత్ర అంతటిలో, ఆయన చిత్తమును పాటించాలని దేవుడు కోరాడు. ఆయన ప్రజలు కొన్ని మార్గములలో కార్యము చేయుట, భావించుట, మరియు నమ్ముట కొరకు దేవుడు పిలచిన సందర్భాలు లేఖనములో వందలుగాను వేలాదిగాను ఉండవచ్చు. ఇప్పుడు, దేవుని సూచిత చిత్తము యొక్క ఈ ప్రకటనలు ఎల్లప్పుడు దేవుని అమితత్వము, నిత్యత్వము, మరియు మార్పు చెందని నైతిక గుణమునకు అనుగుణంగా ఉంటాయి. పలు సమయాలలో పలు విధములుగా ఆయన ప్రజలను పాలుపంచుకొనునట్లు చేస్తూ దేవుడు ఆయన సూచిత చిత్తమును వ్యక్తపరచాడు. మరియు ఆయన సృష్టములు ఆయన ఆజ్ఞలకు తరచుగా అవిధేయులవుతారు కాబట్టి దేవుని యొక్క సూచిత చిత్తము చాలా సార్లు పరిపూర్ణతలోనికి రాకుండా ఉంటుంది.

మరొక ఉదాహరణగా, ఆయన సొంత "చిత్తము" లేక ఆశలను గూర్చి మత్తయి 23:37లో యేసు చెప్పిన మాటలను వినండి.

> యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీయొద్దకు పంపబడినవారిని రాళ్లతో కొట్టుచును ఉండు దానా, కోడి తన పిల్లలను రెక్కలక్రింది కేలాగు చేర్చు కొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చు కొనవలెననియుంటిని గాని మీరు ఒల్లకపోతిరి (మత్తయి 23:37).

ఈ వాక్య భాగంలో తెలేమ (θέλημα) అను నామవాచకము యొక్క క్రియా పదమైన తెలో (θέλω),<2 అను పదమును ఉపయోగిస్తూ యేసు "చేర్చుకొనవలెననియుంటిని" అని చెప్పాడు. అయితే ఈ వాక్య భాగము దేవుని స్వతంత్ర శ్రేష్టతను గూర్చి మాట్లాడదు. చరిత్రలో అనేక సార్లు "తన

పిల్లలను" హింసించువారి నుండి విమోచించుట కొరకు యెరూషలేములో "చేర్చుకోవాలని" యేసు కోరాడు, ఆశించాడు, లేక చిత్తము కలిగియుండినాడు. అయితే యెరూషలేము ప్రజలు "నొల్లకపోవుట" వలన యేసు యొక్క ఆశ నెరవేర్చబడలేదు. ఇశ్రాయేలు ప్రవక్తలను మరియు స్వయంగా యేసును తిరస్కరించింది.

ఇవి మరియు అనేక ఇతర లేఖన భాగములు బైబిలులో అనేక మార్లు కనిపించు దృక్పథము వైపు చూపుతాయి. సృష్టితో ఆయన అంతర్ వ్యాప్తితో కూడిన చారిత్రిక పాలుపంపులను చూపు చిహ్నములుగా దేవుడు ప్రణాళిక కలిగియున్నాడని, ఉద్దేశములు కలిగియున్నాడని, సలహా ఇస్తున్నాడు మరియు ఆజ్ఞలను జారి చేస్తున్నాడని, ఆయన చిత్తమును మరియు ఆనందమును తెలియజేస్తున్నాడని లేఖనములు తరచుగా మాట్లాడుతుంటాయి. మరియు ఈ దేవుని చారిత్రిక ప్రణాళికలు మితమైనవి, తాత్కాలికమైనవి, మరియు తరచుగా మారేవిగా ఉన్నవి.

దైవిక అంతర్ వ్యాప్తి మీద దృష్టిపెట్టు దేవుని ప్రణాళిక మీద బైబిలు దృక్పథములను మనము పరిగణించాము కాబట్టి, లేఖనములు దేవుని ప్రణాళికను సృష్టి మీద దేవుని స్వతంత్ర శ్రేష్టత వైపుకు ఎలా ఆధారితము చేస్తాయో చూద్దాము.

## దైవిక స్వతంత్ర శ్రేష్టత

మనము ఇంతకు ముందు చూసినట్లుగా, సృష్టితో దేవుని అంతర్ వ్యాప్తి పాలుపంపులను ఉద్ఘాటించు విధముగా లేఖనములు దేవుని ప్రణాళికను గూర్చి తరచుగా మాట్లాడతాయి. అయితే ఇది చిత్రములో సగ భాగము మాత్రమే. దేవుడు ఆయన సృష్టిలోని పరిమితులు అన్నిటి మీద *స్వతంత్ర శ్రేష్టత* కలిగియున్నాడని మనకు తెలుసు. కాబట్టి, ఆయన స్వతంత్ర శ్రేష్టత గలవాడని, ఆయన అమితమైన, నిత్యమైన మరియు మార్పులేని వాడను సత్యమును ప్రతిబింబించు విధముగా దేవుని ప్రణాళికను గూర్చి లేఖనములు మాట్లాడతాయి. యెషయా 46:10 దేవుని "ఉద్దేశము" మరియు "ఆనందము"ను గూర్చి తెలుపు విధమును ఒకసారి వినండి:

> నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు,
> చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవువాటిని తెలియజేయుచున్నాను.
> పూర్వకాలమునుండి నేనే యింక జరుగనివాటిని తెలియజేయుచున్నాను
> (యెషయా 46:10).

సృష్టితో ఆయన చారిత్రిక పాలుపంపులకు పూర్తి భిన్నముగా ఈ లేఖన భాగము దేవుని ప్రణాళికలను తెలియజేయుచున్నదని చూచుట అంత కష్టమేమి కాదు. దేవుడు ఆయన "ఉద్దేశము"ను గూర్చి మాట్లాడాడు — క్రియా మూలమైన యాట్స్ (יעץ) నుండి — మరియు "ఆయనకు నచ్చినదానిని చేయుట"ను గూర్చి కూడా ఆయన మాట్లాడాడు — హెబ్రీ పదమైన చపేట్స్ (חפץ). అయితే అతడు ఈ పదములను ఆయన స్వతంత్ర శ్రేష్టతతో ముడిపెట్టాడు. ఆయన "ఆది నుండి కలుగబోవువాటిని తెలియజేయుచున్నాడని" అను సత్యమును గూర్చి మాట్లాడాడు — ఆయన నిత్యత్వమును సంబోధిస్తూ. మరియు ఆయన ఉద్దేశము మారలేనిది మరియు విఫలము కానిది అని ఆయన స్పష్టము చేశాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన చెప్పినట్లు, "నా ఆలోచన నిలుచునను"; "నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదను." యోబు 42:2లో యోబు దేవుని ఎదుట ఒప్పుకున్నప్పుడు కూడా మనము ఇదే దృక్పథమును చూస్తాము:

> నీవు సమస్తక్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని (యోబు 42:2).

స్వతంత్ర శ్రేష్ఠతతో దేవుని ప్రణాళిక యొక్క అనుబంధము ఎఫెసీ. 1:12లోని సుపరిచితమైన మాటలలో స్పష్టముగా కనిపిస్తుంది, అక్కడ పౌలు ఇలా వ్రాశాడు:

> దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు (ఎఫెసీ. 1:12).

అనేక ముఖ్యమైన గ్రీకు పదములు ఈ వాక్యభాగంలో ఉన్నాయి. పౌలు దేవుని ప్రణాళిక — ప్రొతిసిస్ (πρόθεσις) — ఆయన "ఉద్దేశము" — బౌలె (βουλή) — మరియు ఆయన "చిత్తము"ను — తెలెమా (θέλημα) గూర్చి మాట్లాడాడు. అయితే ఈ వచనములో దేవుని స్వతంత్ర శ్రేష్ఠత వైపుకు పౌలు చూపిన మొగ్గును గమనించండి.

మొదటిగా, ఇక్కడ ఉన్న దేవుని "ప్రణాళిక" ఇరుకైన దృష్టిని కలిగినది కాదుగాని, విశాల దృక్పథం కలిగినది; దానిలో "సమస్తము" ఇమిడియున్నది. రెండవదిగా, ఈ ప్రణాళిక చారిత్రిక పరిస్థితులలో అభివృద్ధి చెందినది కాదు; అది శాశ్వతమైనది. క్రీస్తులో "ఏర్పరచుకొనబడిన" వారందరు "[దేవుని] చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి ముందుగా నిర్ణయించుకొనబడిరి." మరియు ఇంతకు ముందు ఇదే అధ్యాయములోని నాల్గవ వచనములో, "జగత్తుకు పునాది వేయబడక మునుపు" క్రీస్తులో దేవుడు తన ప్రజలను ఎన్నుకున్నాడని పౌలు స్పష్టం చేశాడు. మూడవదిగా, ఇక్కడ ఇవ్వబడిన దేవుని ప్రణాళికకు భంగము కలుగదు; అది విఫలము కానిది. దేవుడు "తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు" అని పౌలు వ్రాశాడు — బౌలె (βουλή) మరియు తెలేమ (θέλημα).

అపొ. 2:23లో, బౌలె *అను పదము దేవుడు "నిశ్చయించిన సంకల్పము" అని సరిగానే అనువదించబడింది.* ఈ వచనములో "[యేసు] దేవుడు నిశ్చయించిన సంకల్పము చొప్పున [రోమీయులకు] అప్పగింపబడెను" అని పేతురు చెబుతున్నాడు. మరియు అపొ. 4:28లో బౌలె *అను పదము దేవుని "చిత్తము" అని అనువదించబడింది, మరియు "ఏమి జరగవలెనని [దేవుని] హస్తమును సంకల్పమును* ముందుగా నిర్ణయించెనో" దాని కొరకు అక్కడ సంఘము ప్రార్థించెను. మరియు అదే పదము హెబ్రీ. 6:17లో "ఉద్దేశము" అని అనువదించబడింది, అక్కడ హెబ్రీ పత్రిక రచయిత "[దేవుని] అబద్ధమాడజాలని ఉద్దేశములను" గూర్చి మాట్లాడాడు.

ఇప్పుడు, *బౌలె* మరియు *తెలేమ* అనే గ్రీకు పదములు కొన్నిసార్లు దేవుని చారిత్రిక, సూచిత చిత్తము కొరకు ఉపయోగించబడినవని ఇంతకు ముందు మనము చూశాము. కాని ఎఫెసీ. 1:11లో, పౌలు దేవుని యొక్క "ఉద్దేశము" మరియు "చిత్తము"ను సంబోధించినప్పుడు, ఆయన దేవుని సూచిత చిత్తమును గూర్చి మాట్లాడలేదు. బదులుగా, "దేవుని శాసనపూర్వక చిత్తము" అని వేదాంతవేత్తలు

పిలచుదానిని ఈ వచనము సంబోధిస్తుంది స్థిరమైన శాసనముగా దేవుడు అభిషేకించినది, అనగా విఫలము కాకుండా నిశ్చయముగా జరుగునది.

> దేవుని నిత్యమైన ప్రణాళిక మార్పులేనిది ఎందుకనగా దేవుడు మార్పులేనివాడు, దాని అర్థం ఆయన మారనివాడు. దేవుడు మార్పులేనివాడు అనగా ఆయన మనలను పోలినవాడు కాడు. ఆయన కాలక్రమములో నేర్చుకొనవలసిన, ఎదగవలసిన, అభివృద్ధి చెందవలసిన పని లేదు... ఆయన మార్పులేనివాడు కాబట్టి, ఆయన నుండి వచ్చు ప్రతిది, అనగా ఆయన నిత్యమైన ప్రణాళికకు అనుబంధము కలిగిన ప్రతిది కూడా మారనిదిగా ఉండాలి... మరియు ఈ విధముగా, ఆదాము హవ్వలు తోటలో పాపము చేయక ముందే, జగత్తుకు పునాది వేయబడక ముందే క్రీస్తు పస్కా గొర్రెపిల్ల అయ్యాడని, మరియు ఆయన పాపమునకు ప్రాయశ్చిత్తమును చేకూర్చుతాడని మనకు తెలుసు. మరియు ఈ విధముగా, దేవుని ప్రణాళికను బట్టి ఆయన ఏమైయున్నాడో దానిని బట్టి మార్పులేనివాడు, మరియు ఆయన నిత్య చిత్తము నెరవేరుతుందని మనకు తెలుసు.
>
> — రెవ. ల్యారి కాక్రెల్

యోహాను 6:39-40లో దేవుని శాసనపూర్వక చిత్తమును గూర్చి యేసు పలికాడు:

> ఆయన నాకు అనుగ్రహించిన దానియంతటిలో నేనేమియు పోగొట్టుకొనక, అంత్యదినమున దాని లేపుటయే నన్ను పంపినవాని చిత్తమైయున్నది. కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును (యోహాను 6:39-40).

యేసు *తెలేమ* (θέλημα) అనే గ్రీకు పదము ఉపయోగిస్తూ "నన్ను పంపినవాని చిత్తము" మరియు "నా తండ్రి చిత్తము" అని సంబోధించాడు. అయితే ఇది అవిధేయత చూపలేని దేవుని ఆజ్ఞ కాదు. బదులుగా, యేసు నిశ్చయమైన, భంగము కలిగించరాని దేవుని చిత్తము మీద దృష్టిపెట్టాడు. యేసు "[తండ్రి] [తనకు] అనుగ్రహించిన దానియంతటిలో ఏమియు పోగొట్టుకొనలేడని" దేవుడు చిత్తము చూపాడు లేక శాసించాడు. ఈ వాక్య భాగములో దేవుని చిత్తము ఏమనగా "కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే." ఈ దేవుని చిత్తము ఆయన సార్వభౌమ శాసనమైయున్నది. అది విఫలము చేయబడలేనిది; అది మార్చలేనిది.

ఈ త్వరిత సర్వే నుండి, దేవుని చిత్తము వైపుకు లేఖనములోని రెండు ధోరణులను చూశాము. కొన్ని సార్లు లేఖనములు దేవుని ప్రణాళిక, ఆయన ఉద్దేశము, సలహా, శాసనం, చిత్తము మరియు సంతోషమును అంతర్ వ్యాప్తితో అనుబంధపరుస్తాయి — సృష్టితో ఆయన మితమైన, తాత్కాలికమైన మరియు మార్పుచెందు పాలుపంపులు. ఇతర సమయాలలో, సృష్టి పైన దేవుని అమితత్వము, నిత్యత్వము మరియు మార్పుచెందలేని స్వతంత్ర శ్రేష్ఠత మీద దృష్టి పెడుతూ వారు ఒకే రకమైన

పదజాలమును ఉపయోగిస్తారు. మరియు అది ఎంత కష్టమైనప్పటికీ, దేవుని ప్రణాళికను అర్థము చేసుకొనుట కొరకు మనము బైబిలు ఆధారము గలవారిగా ఉండుటకు ఆశించినట్లయితే, ఈ రెండు దృష్టి కోణములను ఉద్ఘాటించుట కొరకు మనము మార్గములను కనుగొనాలి.

దేవుని ప్రణాళికను గూర్చి ఈ రెండు బైబిలు దృక్పథములను మనస్సులో ఉంచుకొని, మనము మన రెండవ విషయము వైపుకు తిరుగుటకు సిద్ధముగా ఉన్నాము: ఈ విషయముల మీద ఇవాంజెలికల్ క్రైస్తవులు కలిగియున్న వేదాంతశాస్త్ర స్థానములు.

## వేదాంతశాస్త్ర స్థానములు

దురదృష్టవశాత్తు, దేవుని ప్రణాళికను గూర్చి లేఖనములు మాట్లాడు విధానము యొక్క ఏదో ఒక వైపు పైనే సద్భావము కలిగిన క్రైస్తవులు ఎక్కువగా ఉద్ఘాటించారు. మునుపటి కాలములో, ఈ ఉద్ఘాటనలను ఒక ప్రొటెస్టెంట్ డినామినేషన్ కు గుర్తించుట చాలా సులభముగా ఉండేది. శతాబ్దములుగా, వేర్వేరు ధోరణులు బాప్టిస్టు, లూథరన్లు, మెథడిస్టు, ప్రెస్బిటేరియన్లు, రిఫార్మ్డ్ వారు, ఆంగ్లికన్లు మరియు ఇతర ప్రొటెస్టెంట్ సంఘ శాఖలకు వర్ణనలు ఇచ్చాయి. అయితే ఆధునిక చరిత్రలో, డినామినేషన్లను వేరుపరచు గీతలు సమసిపోయాయి, మరియు ఈ సాంప్రదాయిక దృక్పథములలో అనేకము అంతరించిపోయాయి. కాబట్టి, ఇక్కడ సంఘము యొక్క ఒక శాఖ లేక వేరొక శాఖ మాట్లాడు విషయములను గూర్చి మనము మాట్లడము. నేడు డినామినేషన్లన్నిటిలో ఉనికిలో ఉన్న సామన్య, కనీస ధోరణులను గూర్చి ఇక్కడ మనము మాట్లాడదాము.

దేవుని ప్రణాళిక మీద పలు వేదాంతశాస్త్ర స్థానములను రెండు మెట్లలో మనము చూద్దాము. మొదటిగా, ఇవాంజెలికల్ క్రైస్తవులు నేడు పాటించుచున్నట్లు అనిపిస్తున్న రెండు తీవ్రమైన దృక్పథములను మనము చూద్దాము. మరియు రెండవదిగా, ఈ సమస్యలను గూర్చి మనము కేంద్రిత ఇవాంజెలికల్ దృక్పథములు అని పిలువగల దానిని చూద్దాము. మొదటిగా కొన్ని తీవ్ర అభిప్రాయములను చూద్దాము.

### తీవ్ర దృక్పథములు

ప్రతి అంశము మీద లేఖన బోధలకు హేతుబద్ధకమైన సారాంశములు సృష్టించుట సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క ముఖ్య విలువలలో ఒకటైయున్నది. దేవుని ప్రణాళికను గూర్చి లేఖనములు ఏమి బోధించుచున్నవో వివరించుచుండగా ఈ గురిని అందుకొనుటకు ఇవాంజెలికల్ క్రైస్తవులు కష్టపడి పని చేశారు. కాని చాలా సార్లు, తార్కిక స్థిరత్వము కొరకు ఆశ దేవుని ప్రణాళికను గూర్చిన బైబిలు బోధనలలో ఒక కోణము లేక మరొక కోణమును మాత్రమే గుర్తించు తీవ్రతలోనికి మనలను జారిపోయేట్లు చేస్తుంది.

ఈ తీవ్ర దృక్పథములను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించుటకు మనకు సమయము సహకరించదు కాబట్టి, మనము వీటిని గూర్చి విశాలముగా మాట్లాడవచ్చు. ఒక వైపు, సద్భావము కలిగిన క్రీస్తు అనుచరులు అనేకులు "విధివాద వేదాంతశాస్త్రము"లోనికి జారిపోతారు.

విధివాద వేదాంతశాస్త్రము. విధివాద వేదాంతశాస్త్రము పలు రూపములను తీసుకుంది. కాని సంపూర్ణముగా, విధివాదము చరిత్రలో జరిగిన ప్రతిదానిని పూర్తిగా దేవుని స్వతంత్ర శ్రేష్ఠ ప్రణాళిక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆధారంగా జరుగుతున్నట్లు వివరిస్తుంది. ఇప్పుడు, ఈ పాఠంలో మనము చూసినట్లు, దేవుని ప్రణాళిక, ఉద్దేశము, సలహా, శాసనములు, చిత్తము మరియు ఆనందము సృష్టి మీద దేవుని స్వతంత్ర శ్రేష్టతను ప్రతిబింబిస్తుంది అనే నమ్మకమును కొన్ని లేఖన భాగములు సమర్థిస్తాయి. ఈ భావనలో, ఇప్పటి వరకు జరిగినది లేక ఇక ముందు జరగబోవుచున్నది ప్రతిదీ సర్వము వ్యాపించిన, నిత్యమైన మరియు నిష్ఫలముకాని దేవుని ప్రణాళిక ద్వారా నిర్ణయించబడింది. అయితే ఈ అంశము మీద సంపూర్ణ బైబిలు బోధను విధివాదము అందుకొనలేదు. ఆయన తన మితమైన, తాత్కాలికమైన మరియు మార్పు చెందు సృష్టిలో పాలుపంచుకొనుచుండగా దేవుని ప్రణాళికలు, ఉద్దేశములు, సలహా, శాసనములు, చిత్తము మరియు సంతోషములను గూర్చిన బైబిలు బోధనలకు తగిన విలువనిచ్చుటలో అది విఫలమవుతుంది.

> నేను విధివాదిని కాదు. నేను చేయునది కూడా ప్రాముఖ్యమే అని నేను నమ్ముతాను. అందుకే న్యాయ తీర్పు పీఠము ఉన్నది. నేను చేయుచున్నది నేను ఎరిగియున్నానని నేను నమ్ముచున్నాను. నేను రోబోట్ ను కాను. నేను స్వయంగా పనులను చేస్తున్నాను. అయితే దేవుడు నేను చేయు కార్యములచే పరిమితము కాడని నేను నమ్ముచున్నాను. ఆయన నా విధేయతను మరియు నా అవిధేయతను పరిగణించి కూడా ఆయన ఉద్దేశములను నెరవేర్చుకొనగలడు. "దేవుడు సార్వభౌముడైయున్నాడు మరియు వంకర పుల్లలతో ఆయన తిన్నని గీతలు గీయుచున్నాడు." కాబట్టి, నేను వంకర పుల్లనైనా సరే, ఆయన తిన్నని గీత గీయగలడు. కాబట్టి మన నిశ్చయత దేవుడు సర్వశక్తిమంతుడు కాబట్టి ఆయన మనలను రోబోట్ల వలె మార్చుతున్నాడు అను దాని మీద లేదుగాని, ఆయన శక్తి ఎంత గొప్పదంటే ఆయన మనలను స్వతంత్ర నైతిక ప్రతినిధులుగా చేశాడు... ఇది దేవుని సార్వభౌమత్వ సిద్ధాంతము. స్వతంత్ర నైతిక ప్రాతినిధ్యం దేవుని మానవత్వము యొక్క చేతులలో తోలుబొమ్మను చేయదు. అలాగే దేవుని యొక్క సార్వభౌమత్వము మనలను తోలుబొమ్మలుగా చేయదు. దేవుని సార్వభౌమత్వము మన నిర్ణయాలను అభిషేకిస్తుంది మరియు మనము చేయు పనుల ద్వారా ఆయన ఉద్దేశములను నెరవేర్చుతుంది.
>
> — డా. హ్యారి ఎల్. రీడర్ III

విధివాదమును హత్తుకొను ఒకరితో మనము మాట్లాడవలసివస్తే, వారు అనేక ముఖ్యమైన ప్రశ్నలకు ఈ విధముగా జవాబిస్తున్నట్లు గుర్తించవచ్చు:

దేవుడు ఒక ప్రణాళిక కలిగియుండి సృష్టితో సంభాషించునప్పుడు వాటిని ప్రక్కన పెట్టగలడా? విధివాదులు అది "అసాధ్యం" అంటారు.

దేవుని సలహా లేక శాసనములు ఎన్నడైనా నిరాశను కలిగిస్తాయా? విధివాద ఆలోచనలో "ఎన్నడు కాదు."

దేవుని చిత్తమునకు మరియు సంతోషమునకు ఎన్నడైనా భంగము కలుగుతుందా? విధివాదులు "అసాధ్యం" అని జవాబిస్తుంటారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు, ఇలాంటి ప్రశ్నలకు ఇతర జవాబులు ఇస్తున్నట్లు బైబిలు సూచించునప్పుడు, లేఖనములు సన్నివేశములను ఉన్నవి ఉన్నట్లుగా గాక మానవులకు కనిపించు విధముగా వివరిస్తాయని విధివాదులు వాదిస్తారు.

ఇప్పుడు, విధివాద వేదాంతశాస్త్రము వైపుకు ఈ ధోరణిని మనస్సులో ఉంచుకొని, శతాబ్దములుగా క్రైస్తవులు దీనికి పూర్తిగా వ్యతిరేకముగా ఉన్న దృక్పథములోనికి పడిపోయారు అని గమనించుట కూడా చాలా అవసరము. మరొక వైపు, ఈ మధ్య దశాబ్దములలో “బాహాటమైన వేదాంతశాస్త్రము” అని పిలువబడిన స్థానమును వారు హత్తుకున్నారు.

బాహాటమైన వేదాంతశాస్త్రము. బాహాటమైన వేదాంతవేత్తలలో కూడా ఎంతో వ్యత్యాసము ఉంది. కాని మొత్తానికి, దేవుని అంతర్ వ్యాప్తికి సంబంధించి చరిత్రలో జరిగే ఇంచుమించు ప్రతిదానిని ఈ దృష్టి కోణము వివరిస్తుంది. తన సృష్టిలో పాలుపంచుకొనుచుండగా దేవుడు అనేక వేర్వేరు ప్రణాళికలను రూపిస్తాడని నమ్మకటకు బైబిలు మద్దతు ఉన్నదని మనము చూడవచ్చు. మరియు ఈ విధముగా, దేవుడు మితమైన, తాత్కాలికమైన మరియు మార్పుచెందు లోకములో పాలుపంచుకొనుచుండగా, ఆయన చారిత్రిక ప్రణాళికలు, ఉద్దేశములు, సలహా, శాసనములు, చిత్తము మరియు సంతోషము ఎల్లప్పుడూ ఫలబరితమవ్వవు. అయితే బాహాటమైన వేదాంతశాస్త్రము ఈ బోధను విపరీతమైన స్థాయికి తీసుకొనివెళ్లింది. అది దేవుని నిత్యత్వము, సార్వత్రికమైన, విఫలముకాని ప్రణాళికకు తగిన విలువను ఇచ్చుటలో విఫలమవుతుంది. దేవుని మార్పులేని, నిత్యమైన శాసనముల ద్వారా కొన్ని సన్నివేశములు స్థాపించబడినవని ఈ విపరీతమైన అభిప్రాయము గలవారు సమ్మతిస్తారు. క్రీస్తు యొక్క మొదటి రాకడ, ఆయన మహిమ రాకడ యొక్క సమయము, మరియు చరిత్ర యొక్క చివరి పరిణామము వంటి ముఖ్యమైన సన్నివేశములు దేవుని సార్వభౌమ చిత్తము ద్వారా స్థాపించబడినవని వారు తరచుగా గుర్తిస్తారు. కాని ఈ కొన్ని సన్నివేశములు మినహా, దేవుని ప్రణాళికలు, ఉద్దేశములు, మరియు చిత్తము యొక్క సఫలత పూర్తిగా చరిత్ర మీద, ముఖ్యముగా ఆత్మలు మరియు మానవులు తీసుకునే నిర్ణయముల మీద ఆధారపడియుంటాయని బాహాటమైన వేదాంతవేత్తలు సాధారణంగా చెబుతుంటారు.

మనము బాహాటమైన వేదాంతవేత్తలతో మాట్లాడవలసి వస్తే, వారు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు ఈ క్రింది విధముగా జవాబు ఇవ్వవచ్చు:

చరిత్ర కొరకు దేవుని యొద్ద ఒక సంగ్రహమైన, నిత్యమైన, మరియు విఫలము కాని ప్రణాళిక ఉందా? బాహాటమైన వేదాంతశాస్త్రము “లేదు” అని చెబుతుంది.

దేవుని సలహా మరియు శాసనములు ఎన్నడైనా మానవ తిరుగుబాటు వలన భంగపడగలవా? “ఇది ఇంచుమించు ఎల్లప్పుడూ సాధ్యమే,” అని వారంటారు.

దేవుని చిత్తమునకు మరియు సంతోషమునకు ఎన్నడైనా భంగము కలుగుతుందా? బాహాటమైన వేదాంతశాస్త్రము “చాలా సార్లు” అని జవాబిస్తుంది.

ఈ తీవ్రమైన దృష్టి కోణము నుండి, దేవుడు నిత్యమైన, విఫలముకాని ప్రణాళిక కలిగియున్నాడని లేఖనము సూచించినప్పుడు, అది కేవలం కొన్ని ఎన్నుకొనబడిన సన్నివేశములకు మాత్రమే వర్తిస్తుంది అని బాహాటమైన వేదాంతవేత్తలు అంటారు.

> బాహాటమైన వేదాంతశాస్త్రము, లేక కొందరు పిలచుచున్నట్లు “బాహాటమైన దేవశాస్త్రము,” సాంప్రదాయిక ఆర్మేనియావాదములో ఒక భాగమైయున్నది. ఇది



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దానితో ఎన్నో పోలికలు కలిగియున్నది, కాని దాని కంటే తీవ్రమైనదిగా ఉన్నది, ముఖ్యముగా భవిష్యత్తు విషయములో దేవుని జ్ఞానమును గూర్చి అది కలిగియున్న అభిప్రాయములో. వారు “వర్తమానవాదము” అనే అభిప్రాయము కలిగియుంటారు, అది దేవుడు భూతకాలమును గూర్చి సమస్తమును ఎరిగియున్నాడు, వర్తమాన కాలమును గూర్చి సమస్తను ఎరిగియున్నాడు, భవిష్యత్తును గూర్చి చాలా వరకు ఎరిగియున్నాడు, కాని … మానవ స్వతంత్ర నిర్ణయములు లేక మానవ స్వతంత్ర నిర్ణయముల మీద ఆధారపడినది ఏది ఆయన ఎరుగడని వాదిస్తారు. సంఘ చరిత్రయంతటిలో అన్ని పెద్ద క్రైస్తవ పరంపరలలోని విశ్వాసులందరు దీనికి అసమ్మతి తెలిపారు, మరియు దేవునికి భవిష్యత్తు కూడా మొత్తము తెలుసు అని ఉద్ఘాటించారు... కీర్తనలు 139 దీనిని గూర్చి మాట్లాడుతుంది, మనము మన నోళ్లు తెరచి మాట్లాడక ముందే మన నాలుకల మీద ఏమి ఉన్నదో దేవునికి తెలుసు. ప్రవచనములు మరియు నెరవేర్పులు ఉన్నాయి, ముఖ్యముగా 1 రాజులు మరియు 2 రాజులు లో ఉన్నాయి. యెహోవా తనను తాను సమస్త దేశముల దేవతలతో, ముఖ్యముగా భవిష్యత్తును గూర్చిన జ్ఞానము ద్వారా ఎలా వ్యత్యాసపరచుకుంటాడో తెలుపుటకు యెషయా 40-48 గొప్ప బోధననిస్తుంది. క్రొత్త నిబంధనలో, మనము అడగక మునుపే మన అవసరతలన్ని దేవునికి తెలుసు అని యేసు నిశ్చయతనిచ్చాడు. ఆయన శ్రమలు, ఆయన మరణము మరియు వేదన ద్వారా, పేతురు బొంకుటను గూర్చి యూదా అప్పగించుటను గూర్చి ముందుగా చెప్పుట ద్వారా భవిష్యత్తును గూర్చి తాను కలిగియున్న జ్ఞానమును ప్రదర్శించాడు. సత్యమేమిటంటే, ఇలాంటివి అనేక ఉదాహరణలు ఉన్నాయి... యేసు పేతురు బొంకుటను మరియు యూదా అప్పగించుటను గూర్చి ముందుగా తెలియజెప్పిన సందర్భములో, ఆయన శిష్యులతో ఇలా మాట్లాడుతున్నాడు, “నేనే ఆయనను అని మీరు తెలుసుకొను నిమిత్తము, అది జరుగుటకు ముందే నేను మీకు తెలియజెప్పితిని.” ఆయన సొంత దేవత్వమును గూర్చి ఇది ఒక దావా. మరియు ఈ విధముగా, ప్రశ్న ఏమిటంటే, భవిష్యత్తులో జరుగు విషయములను గూర్చి సంపూర్ణ జ్ఞానము ఉన్నదని గాక కేవలము విషయములను ఆయన ఊహించగలడు అని చెప్పు విధముగా, ఆయన సొంత విశేష దైవత్వమును గూర్చి పాత మరియు క్రొత్త నిబంధనలలో ఉన్న బలమైన రుజువును దేవుడు ఒక అనిశ్చితమైన దాని మీద ఉంచగలడా. ఈ కారణముల చేత, బాహాటమైన దేవశాస్త్రము యొక్క బోధకు భిన్నముగా దేవునికి భవిష్యత్తును గూర్చి సంపూర్ణంగా తెలుసు అని అన్ని ప్రధానమైన పరంపరలలోని విశ్వాసులు ఉద్ఘాటించారు.

— డా. స్టీవెన్ సి. రాయ్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విధివాద మరియు బాహాటమైన వేదాంతశాస్త్రము వంటి తీవ్రమైన దృక్పథములను మనస్సులో ఉంచుకొని, దేవుని ప్రణాళిక మీద ఇతర వేదాంతశాస్త్ర స్థానములను చూద్దాము — దేవుని గూర్చిన వేదాంతశాస్త్రములోని ఈ భాగము మీద మధ్యేవాద ఇవాంజెలికల్ దృక్పథములు అని మనము పిలచునది.

## మధ్యేవాద దృక్పథములు

ఏదో ఒక విధముగా, దేవుని ప్రణాళికను గూర్చి లేఖనములు బోధించు రెండు వైపులను అధికారిక ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము ఉద్ఘాటించినది అని చెప్పుట సరైన పనే అవుతుంది. మధ్యేవాద దృక్పథము కూడా చరిత్ర లో జరిగే ప్రతిదాని మీద ఒక సంగ్రహమైన, నిత్యమైన, విఫలముకాని ప్రణాళికను దేవుడు కలిగియున్నాడని ఒప్పుకొంటుంది. మరియు దేవుడు సృష్టిలో పాలుపంచుకొనుచుండగా, ఆయన పరిధి పరిమితి కలిగిన, తాత్కాలికమైన మరియు మార్పుచెందు ప్రణాళికలను కూడా ఏర్పరుస్తాడని కూడా అదే శక్తితో వారు ఉద్ఘాటిస్తారు. వీటిలో ఏదో ఒకటి సత్యము అని మాత్రం కాదు. బదులుగా, తీవ్రతల వైపుకు మొగ్గుచూపినవారికి భిన్నంగా, రెండు దృక్పథములు సత్యములని ఇవాంజెలికల్ వేదాంతవేత్తలు వక్కాణించారు.

ఆయన స్వతంత్ర శ్రేష్టత మరియు ఆయన అంతర్ వ్యాప్తికి అనుబంధములో లేఖనములు దేవుని ప్రణాళికను గూర్చి మాట్లాడు మార్గములను మనము హత్తుకొనునప్పుడు, మనము క్రైస్తవ విశ్వాసములోని అత్యంత నిగూఢమైన మర్మములను ఎదుర్కొంటాము. దేవుడు వాటిని లేఖనములో వివరించినంత వరకు మనుష్యులు వాటిని అర్థము చేసుకోగలరు. కాని ప్రతి సమస్యను పరిష్కరించు విధానములో లేక తలెత్తు ప్రతి పశ్నకు జావాబిచ్చు విధములలో మాత్రం వాటిని మనము అర్థము చేసుకోలేము. బదులుగా, ఈ విషయమును కూడా మనము త్రిత్వము మరియు క్రీస్తు యొక్క రెండు స్వభావముల వలె అధ్యయనం చేయుట బుద్ధిగల పని. దేవుని ప్రణాళికలో ఉన్న ప్రతి మర్మమును పరిష్కరించుటకు ప్రయత్నించుటకు బదులుగా, ఈ బైబిలు దృక్పథముల యొక్క రెండు వైపులను మనము నేర్చుకోవాలి మరియు మానవ అవగాహన ఎంతో పరిమితమైనదని ఒప్పుకోవాలి.

దేవుని ప్రణాళికను గూర్చి మధ్యేవాద ఇవాంజెలికల్ దృక్పథములను కలిగియున్న వేదాంతవేత్తలతో మనము సంభాషించవలసి వస్తే, వారు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు ఈ విధముగా జవాబిస్తారు:

చరిత్ర కొరకు దేవుడు ఒక సమగ్రమైన, నిత్యమైన మరియు మారలేని ప్రణాళిక కలిగియున్నాడా? "అవును."

చరిత్రలో తాను పాలుపంచుకొనుచుండగా ఆయన కొన్ని విశేషమైన ప్రణాళికలను సిద్ధపరుస్తాడా? "అవును."

దేవుని యొక్క నిత్యమైన ప్రణాళిక, ఉద్దేశము, సలహా, శాసనములు, చిత్తము మరియు సంతోషము విఫలము కాకుండా నెరవేరతాయా? "అవును."

అయితే దేవుని యొక్క *చారిత్రిక* ప్రణాళికలు, ఉద్దేశములు, సలహా, శాసనములు, చిత్తము మరియు సంతోషమునకు భంగము కలుగగలదా? "అవును."

మరొక మాటలో, ఇవాంజెలికల్ వేదాంతశాస్త్రము యొక్క ముఖ్యమైన శాఖ లేఖనములోని బోధల యొక్క రెండు వైపులను ప్రతిబింబించుటకు ప్రయత్నిస్తుంది. అది దేవుని స్వతంత్ర శ్రేష్ట, నిత్యమైన ప్రణాళికను మరియు ఆయన అంతర్ వ్యాప్తి, చారిత్రిక ప్రణాళికలను రెంటిని ఉద్ఘాటిస్తుంది.

ఈ మధ్యేవాద దృక్పథములు ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క ముఖ్య శాఖను రూపుదిద్దగా, వాటిని ప్రతిపాదించువారి మధ్యలో కొన్ని భేదములు తలెత్తాయి. సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క ఉపరితలములోనికి తరచుగా కదిలిన రెండు ముఖ్యమైన భేదములను మనము ప్రస్తావించుదాము. దేవుని నిత్య శాసనముల క్రమములో అభివృద్ధి చెందిన మొదటి విభిన్న దృష్టి కోణములను పరిగణించండి.

నిత్య శాసనముల యొక్క క్రమము. క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని శాసనముల యొక్క క్రమమును గూర్చి ప్రస్తావించినప్పుడు, చరిత్ర కొరకు దేవుడు కలిగియున్న నిత్య ప్రణాళికలో ఉన్న తార్కికమైన క్రమమును వారు మనస్సులో ఉంచుకుంటారు. దేవుడు సృష్టిలోని మొదటి కార్యమును చేయుటకు ముందు ఇచ్చిన ముఖ్యమైన శాసనముల మధ్య ఉన్న పరస్పర బంధములు ఏమిటి? ఈ దృష్టి కోణమునకు అనేక సంస్కరణలు ఉన్నాయి, కాని వాటిని మూడు విధములుగా క్రోడీకరించుట ఆనవాయితీగా మారింది:

ప్రథమ స్థానంలో, మనము సుప్రలప్సేరియనిజం గూర్చి ప్రస్తావించాలి, ఇది ల్యాటిన్ పదములైన *సుప్ర*, అర్థం "పైన," మరియు *లప్సస్*, అర్థం "పతనం," నుండి వెలువడింది. ఈ పేరు తెలియపరచుచున్నట్లుగా, ఆయన ప్రజలను రక్షించుటకు దేవుడు ఇచ్చిన శాసనం, పాపములోనికి మానవత్వము పడిపోవుటకు అవకాశము ఇచ్చిన ఆయన శాసనమునకు "పైన" ఉంచబడాలి, లేక ముందు ఉంచబడాలి. దేవుని నిత్య శాసనముల క్రమమును గూర్చిన ఈ అభిప్రాయమును ఈ విధముగా క్రోడీకరించవచ్చు: మొదటిగా, క్రీస్తులో దేవుడు ఎన్నుకొనిన ప్రజలను రక్షించి మిగిలినవారందరి మీదికి తీర్పును తెచ్చుట; రెండవదిగా, సృష్టించుటకు శాసనము; మూడవదిగా, పాపములోనికి పడిపోవుటను అనుమతించు శాసనం; నాల్గవదిగా, క్రీస్తులో విమోచనను అనుగ్రహించుటకు మరియు పొందుకొనుటకు శాసనం; మరియు ఐదవదిగా, క్రీస్తులో విమోచనను నిజమైన శిష్యులకు అన్వయించు శాసనం.

రెండవ స్థానంలో, మనము ఇన్ఫ్రాలప్సేరియనిజం ను గూర్చి ప్రస్తావించాలి. ఇది ల్యాటిన్ పదములైన *ఇన్ఫ్రా*, అర్థం "క్రింద," మరియు *లప్సస్* అనగా "పతనము," నుండి వెలువడింది. ఈ పేరు చెబుతున్నట్టుగా, ఆయన ప్రజలను రక్షించుటకు దేవుడు ఇచ్చిన శాసనం, పాపములోనికి మానవత్వము పడిపోవుటకు అవకాశము ఇచ్చిన ఆయన శాసనమునకు "క్రింద" ఉంచబడాలి, లేక తరువాత ఉంచబడాలి. దేవుని నిత్య శాసనముల క్రమమును గూర్చిన ఈ అభిప్రాయమును ఈ విధముగా క్రోడీకరించవచ్చు: మొదటిగా, సృష్టించుటకు శాసనము; రెండవదిగా, పాపములోనికి పడిపోవుటను అనుమతించు శాసనం; మూడవదిగా, క్రీస్తులో దేవుడు ఎన్నుకొనిన ప్రజలను రక్షించుటకు శాసనం; నాల్గవదిగా, క్రీస్తులో విమోచనను అనుగ్రహించుటకు మరియు పొందుకొనుటకు శాసనం; మరియు ఐదవదిగా, క్రీస్తులో విమోచనను నిజమైన శిష్యులకు అన్వయించు శాసనం.

మూడవ స్థానంలో, సబ్లప్సేరియనిజం అని పిలువబడు అభిప్రాయమును గూర్చి మనము ప్రస్తావించాలి, మరియు ఇది ల్యాటిన్ పదములైన *సబ్*, అనగా "క్రింద," మరియు *లప్సస్* అనగా "పతనము" నుండి వెలువడింది. ఈ అభిప్రాయమును కొన్నిసార్లు ఇన్ఫ్రాలప్సేరియనిజం యొక్క



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపశాఖగా పరిగణిస్తారు. ఈ పేరు తెలియజేయుచున్నట్టుగా, దేవుడు తన ప్రజలను రక్షించుట అను శాసనమును పాపములోనికి మానవత్వము పడిపోవుట అను శాసనము "క్రింద," లేక తరువాత ఉంచాడు. కాని ఈ అభిప్రాయములో, రక్షించుటకు శాసనము విమోచించుట కొరకు దేవుడిచ్చిన శాసనమునకు ముందు వచ్చిందిగాని, తరువాత కాదు. ఈ దృక్పథమును ఈ క్రింది విధముగా క్రోడీకరించవచ్చు: మొదటిగా, సృష్టించుటకు దేవుడిచ్చిన శాసనము; రెండవదిగా, పాపములోనికి పడిపోవుటను అనుమతించుటకు దేవుడిచ్చిన శాసనం; మూడవదిగా, క్రీస్తులో విమోచనను అనుగ్రహించుటకు మరియు పొందుకొనుటకు దేవుడిచ్చిన శాసనం; నాల్గవదిగా, నమ్మువారిని రక్షించుటకు శాసనం; మరియు ఐదవదిగా, క్రీస్తులో విమోచనను నిజమైన శిష్యులకు అన్వయించు శాసనం

చాలా వరకు, వేదాంతవేత్తలకు సహాయం చేయుటకు అభివృద్ధి చేయబడిన ఈ భిన్నమైన దృక్పథాలు *ఇతర* రకముల వేదాంతశాస్త్ర ప్రశ్నలకు కూడా జవాబులిస్తాయని గుర్తించుట చాలా అవసరము. దేవుని నిత్య శాసనముల యొక్క క్రమము మీద భిన్నమైన అభిప్రాయములను రూపొందించుట ఈ క్రింది ప్రశ్నల వంటి ప్రశ్నలతో పోరాటంలో వేదాంతవేత్తలకు సహాయము చేసింది:

దేవుని ప్రణాళిక మానవత్వము పాపములో పడిపోవుటకు అనుమతించి కేవలం కొంత మందికి మాత్రమే రక్షణనిచ్చుచున్నప్పుడు, మనము దేవుని మంచితనమును గూర్చి ఎలా నమ్మగలము?

దేవుని యొద్ద ఒక సమగ్రమైన, నిత్యమైన మరియు విఫలము కాని ప్రణాళిక ఉన్నప్పుడు, ప్రజలందరికీ సువార్తనిచ్చు దేవుని అవకాశము ఎలా నిజాయితీగలదవుతుంది?

దేవుడు మన క్రియల మీద సార్వభౌమత్వము కలిగియున్నప్పుడు మానవుల యొక్క నైతిక బాధ్యతను మనము ఎలా ఉద్ఘాటించగలము?

ఇవి ప్రాముఖ్యమైన ప్రశ్నలు. అయినను, దేవుని నిత్య శాసనముల యొక్క తార్కికమైన క్రమమును గుర్తించుటకు లేఖనములు మనకు తగిన సమాచారమును ఇచ్చుట లేదని ఎక్కువ మంది ఖ్యాతిగాంచిన ఇవాంజెలికల్ వేదాంతవేత్తలు గుర్తిస్తారు. కాబట్టి, చాలా వరకు, మధ్యేవాద ఇవాంజెలికల్ క్రైస్తవులు ఒకదాని కంటే మరొక అభిప్రాయము వైపు ఎక్కువ మొగ్గు చూపుటకు శోధింపబడినప్పటికిగాని, వీటిలో ఎంతో గొప్ప ఊహ దాగియున్నదని మనము సరిగానే నిర్ధారించాము. అవి దేవుడు లేఖనములో బయలుపరచిన దానికి ఎంతో భిన్నముగా ఉన్నాయి.

> సరే, ఒకరు శాసనముల యొక్క క్రమమును గూర్చి మాట్లాడునప్పుడు, అట్టి చర్చ సాధారణంగా దేవుడు చేయు కార్యములకు ఒక తార్కికమైన క్రమమును ఇవ్వాలని చేసే ప్రయత్నములో నుండి పుట్టుకొస్తుంది... ఏదియు ఉనికిలో లేక మునుపే, అసలు "సమయం" అని మనము యెరిగినది ఉనికిలో లేక మునుపే, దేవుడు ఉనికిలో ఉండెను, కాని ఇక్కడ దేవుడు ఎలా ఉంటాడో అని మాత్రమే మనకు తెలియదు కాబట్టి దానిలో కొంత ఊహ దాగియున్నది. అందుకే ఉత్తమమైన వేదాంతవేత్తలు శాసనముల యొక్క క్రమమును గూర్చి మాట్లాడునప్పుడు, వారు తర్కము, పొందిక వంటి తాత్కాలికమైన విషయములను గూర్చి మాట్లాడుటలేదు గాని, దేవుని గూర్చి, పతనము, మరియు దేవుని ప్రణాళికల యొక్క వరుస మొదలగువాటిని గూర్చి తాత్కాలికమైన క్రమములో గాక, తార్కికమైన రీతిలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**లేఖనముల సాక్ష్యమునకు నమ్మకముగా ఉండునట్లు దేవుని గూర్చి లేఖనములు చెప్పునదంతటిని పొందుపరచి మాట్లాడుటకు మార్గమైయున్నది.**

— డా. డి. ఏ. కార్సన్

దేవుని నిత్య శాసనముల యొక్క క్రమమును గూర్చి మధ్యేవాద దృక్పథములు కలిగినవారి మధ్య ఉన్న భేదములతో పాటుగా, దేవుని నిత్య శాసనములు మరియు ఆయన భవిష్యద్ జ్ఞానమునకు మధ్య ఉన్న అనుబంధమును గూర్చి కూడా ఇవాంజెలికల్ క్రైస్తవులు భిన్నమైన అభిప్రాయములను కలిగియున్నారు.

నిత్యమైన శాసనములు మరియు భవిష్యద్ జ్ఞానము. చాలా సార్లు, ఈ చర్చలలో మూడు క్రొత్త నిబంధన లేఖన భాగములు ఎత్తిచూపబడినవి. అపో. 2:23లో, క్రీస్తు సిలువవేయబడుట అనునది "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును" అనుసరించి జరిగాయని పేతురు చెప్పాడు. 1 పేతురు 1:1-2 "దేవుని భవిష్యద్ జ్ఞానముబట్టి ఏర్పరచబడిన" దేవుని ప్రజలను గూర్చి సంబోధిస్తుంది. "దేవుడు ఎవరిని ముందుగా ఎరిగెనో, వారిని ముందుగా నిర్ణయించెను" అని రోమా. 8:29 చెబుతుంది. ఈ లేఖన భాగములు దేవుని నిత్య శాసనములు మరియు ఆయన భవిష్యద్ జ్ఞానమునకు మధ్య పరస్పర అనుబంధముల వైపు చూపుచున్నవని స్పష్టమవుతుంది.

చాలా వరకు, ఇవాంజెలికల్ క్రైస్తవులు ఈ లేఖన భాగములను దేవుని నిత్య శాసనములు మరియు భవిష్యద్ జ్ఞానమునకు మధ్య ఉన్న అనుబంధముతో రెండు విధాలుగా అన్వయపరచారు. ఒక వైపు, దేవుని భవిష్యద్ జ్ఞానము ఆయన శాసనములకు పునాదిగా ఉన్నదని మనలో చాలా మందిమి నమ్మాము. మరొక మాటలో, నిత్యత్వములో, చరిత్రలో జరగబోయిన విషయములు దేవుడు ఎరిగియుండెను. సన్నివేశములు ఎలా జరుగవలసియున్నదో ఆయన గ్రహించాడు — ఆత్మలు మరియు మానవులు చేయబోవు ఎంపికలలో ఆయన పాలుపంపులతో సహా. ఈ భవిష్యద్ జ్ఞానము ఆధారంగా, సమస్త సన్నివేశములు తప్పిపోకుండా జరుగు ఒక నిత్య ప్రణాళికను ఆయన శాసించాడు.

మరొక వైపు, చరిత్రను గూర్చి దేవుడు కలిగియున్న భవిష్యద్ జ్ఞానమునకు ఆధారం ఆయన శాసనములే అని చెప్పిన అనేక మంది ఇవాంజెలికల్ క్రైస్తవులు కూడా ఉన్నారు. ఈ అభిప్రాయములో, దేవుడు కేవలం ఆయన సొంత ఇష్టత ద్వారా చరిత్రలో జరిగు ప్రతిదానిని శాసించాడు లేక పొందుపరచాడు. మరియు ఈ తప్పిపోని ప్రణాళిక చరిత్రలో జరుగు ప్రతిదానిని గూర్చి దేవునికి భవిష్యద్ జ్ఞానమును ఇచ్చింది.

ఈ విషయముల మీద వాదములు చాలా సార్లు దేవుని యొక్క మంచితనము మరియు మానవుల యొక్క సొంత చిత్తము వంటి ఇతర వేదాంతశాస్త్ర సమస్యల ద్వారా పురికొల్పబడినవి. దీనిలో దేవుని భవిష్యద్ జ్ఞానమును గూర్చి బైబిలు మాటలాడునప్పుడు అది కేవలం సన్నివేశములను గూర్చి దేవుని యొక్క భవిష్యద్ జ్ఞానము మీద దృష్టిపెడుతుందా లేక ఆయన రక్షణ కొరకు ఏర్పరచుకొనిన ప్రజల యొక్క వ్యక్తిగత, ప్రేమగల భవిష్యద్ జ్ఞానము మీద దృష్టి పెడుతుందా అను విషయమును గూర్చిన అసమ్మతులు కూడా ఉన్నాయి.

అయితే, మనమంతా కొన్ని విషయములలో మాత్రం సమ్మతించగలము. దేవునికి సమస్త విషయములను గూర్చి భవిష్యద్ జ్ఞానము కలదని లేఖనములు బోధించుచున్నాయా? అవును.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు నిత్య రక్షణతో సహా సమస్తమును ముందు నుండే నిర్ణయించాడని లేఖనములు బోధించుచున్నాయా? అవును. కాబట్టి, మనము ఈ దృక్పథములలో ఒకదాని కంటే ఎక్కువగా మరొక దాని వైపు ఎంతగా మొగ్గుచూపినా, తుదకు, దేవుని శాసనములు మరియు ఆయన భవిష్యద్ దృష్టి అనేక విధములుగా కలసి ఉంటాయని మనమంతా ఒప్పుకోవాలి. మరియు మనము నిత్యత్వములో ఉన్న దేవుని గూర్చి చర్చించుచున్నాము కాబట్టి, మన సాధారణ ఆలోచనా విధానములు వర్తించవు. దేవుని శాసనములు లేక ఆయన భవిష్యద్ జ్ఞానమును గూర్చి సిద్ధాంతపరముగా ఉండుట అనగా లేఖనము బయలుపరచిన దానిని అధిగమించి వెళ్లుటయే. తాను వ్రాసిన ఇన్స్టిట్యూట్స్ *ఆఫ్ క్రిస్టియన్ రిలీజియన్*, మూడవ పుస్తకము, ఇరవై ఒకటవ అధ్యాయము, ఐదవ భాగములో జాన్ కెల్విన్ వ్రాసినట్లుగా:

> అవును, మనము రెండు సిద్ధాంతములను [ఆయన భవిష్యద్ జ్ఞానము మరియు నిత్య శాసనములు] దేవునిలో ఉంచుతాము, కాని ఒకదానిని మరొకదానికి క్రింద ఉంచుట అనుచితముగా ఉంటుంది.

చరిత్ర అంతటి మీద దేవుని యొక్క సార్వభౌమత్వమును ఖచ్చితముగా నమ్మువారిలో కెల్విన్ ప్రసిద్ధిగాంచినవాడు. ఇక్కడ చూపబడినట్లు, దేవుని భవిష్యద్ జ్ఞానము మరియు ఆయన నిత్య శాసనములు ఒకదానితో ఒకటి ఎలా అనుబంధం కలిగియుంటాయో లేఖనములు స్పష్టముగా తెలియపరచవు. కాబట్టి, “ఒకదానిని మరొక దాని యొక్క ఆధీనం చేయుట అనుచితమైన పని.”

తుదకు, మనము దేవుని ప్రణాళికను పరిగణించిన ప్రతిసారి, బైబిలు బోధనలోని ఇరు వైపులు — మధ్యేవాద ఇవాంజెలికల్ దృక్పథములలో ప్రతిబింబింపబడినవి — క్రైస్తవ జీవితమునకు ఎంతో ప్రాముఖ్యమైనవని మనము గుర్తుంచుకోవాలి. దేవుడు జీవితములోని ప్రతి శ్రమ మరియు శోధన పైన అధికారం కలిగియున్నాడు. దేవుడు నిర్ణయించిన విధముగా జీవితములో ప్రతిది జరుగుతుంది. అదే సమయములో, దేవుడు మన జీవితములలో కూడా ఎంతో సన్నిహితముగా పాలుపంచుకొనుచున్నాడు. చాలా సార్లు మనము చేయు ఎంపికల ఆధారంగా దేవుడు చరిత్రను ఏదో ఒక దశలోనికి మలుస్తుంటాడు. ఈ అభిప్రాయములలో దేనినైనా మనము తిరస్కరించినట్లయితే, మనము లేఖన బోధలలోని అత్యంత ఘనమైన మరియు జీవిత-పాఠములను నేర్పు బోధనలను పొందలేకపోవుచున్నాము. దేవుని ప్రణాళిక, ఉద్దేశములను కలిగియుండుట, సలహానిచ్చుట మరియు శాసనములు చేయుట, మరియు ఆయన చిత్తము మరియు సంతోషమును గూర్చిన బైబిలు బోధనల యొక్క ఇరు వైపులు క్రీస్తు అనుచరులుగా మన నమ్మకమైన పరిచర్య కొరకు కీలకమైనవిగా ఉన్నాయి.

> వేదాంతశాస్త్రములో తరచుగా తెలెత్తుచున్న ప్రశ్నలలో ఒకటి దేవుని సార్వభౌమత్వము మరియు మానవ స్వాతంత్ర్యము మధ్య ఉన్న అనుబంధము, మనము చేయు ఎంపికలు మరియు దేవుని యొక్క చిత్తము మరియు ఉద్దేశముల మధ్య అనుబంధమునకు సంబంధించినదైయున్నది. మరియు వీటిలో ఒక దాని కంటే ఎక్కువగా మరొక దాని వైపుకు మొగ్గుచూపు వేదాంతవేత్తలను మీరు కనుగొనవచ్చు. నిజముగా గొప్ప వేదాంతవేత్తలు ఈ రెంటిని వాటి యొక్క బైబిలు సంపూర్ణతలో బోధిస్తారని నేననుకొనుచున్నాను. కాని మన అభిప్రాయము ఎలా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఉన్నా, మనము ఒకరి నుండి ఒకరము కొంత నేర్చుకోవచ్చని నేననుకొనుచున్నాను. మానవ ఎంపికలను ఉద్ఘాటించువారు దేవుని సార్వభౌమత్వమును గూర్చి బోధించు లేఖన భాగములను మరియు అవి ఎంత సమగ్రమైనవో మరియు జరుగు ప్రతిది దేవుని ఉద్దేశమును నెరవేర్చుటకు జరుగును అను విషయమును చిన్నచూపు చూస్తాయి. మరియు మరొక వైపు, దేవుని యొక్క సార్వభౌమత్వమును ఉద్ఘాటించువారు, మానవులు చేయు నిజమైన ఎంపికలను మరియు లోకములో జరుగు విషయములలో వారి ఎంపికల యొక్క ప్రాముఖ్యతను చిన్న చూపు చూస్తారు. మరియు మన వేదాంతశాస్త్రమునకు సమ్మతించు లేఖన భాగముల వైపు ఎక్కువ మొగ్గు చూపి ఇతరుల అభిప్రాయములకు సంబంధించిన లేఖన భాగములను చిన్న చూపు చూచుట లేక వాదించి విడిచిపెట్టుట మనందరము ఎదుర్కొను ఒకే శోధన అని నేననుకుంటాను. మనము ఒకరితో ఒకరము ఎంతగా వేదాంతశాస్త్ర చర్చలలో పాలుపంచుకుంటే, అంతగా మనము ప్రతి లేఖన భాగము యొక్క ప్రాముఖ్యతను చూడగలము మరియు దాని యొక్క పరిమాణములతో పోరాడగలమని నేను అనుకొనుచున్నాను.
>
> — డా. ఫిలిప్ రైకెన్

లేఖనములు మరియు క్రమబద్ధ వేదాంతశాస్త్రము దేవుని ప్రణాళికను పరిగణించు విధానమును చూసిన పిమ్మట, మనము ఈ పాఠం యొక్క రెండవ ప్రాముఖ్యమైన అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము: దేవుని కార్యములు. ఈ సమయములో, సృష్టి కొరకు దేవుడు కలిగియున్న నిత్య ప్రణాళికను మరియు అనేక చారిత్రిక ప్రణాళికలను ఆయన ఎలా జరిగిస్తాడో మనము చూద్దాము.

## దేవుని కార్యములు

లోక చరిత్రలో దేవుడు చేసిన దాని మీద, ఆయన చేయుచున్న దాని మీద మరియు ఆయన చేయబోవుచున్నదాని మీద లేఖనములు ఎక్కువ దృష్టిని పెడతాయి. బైబిలులో ఈ అంశముల యొక్క ప్రాముఖ్యత వేదాంతవేత్తలను దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము మీద ఎక్కువ దృష్టిని నిలుపునట్లు పురికొల్పింది. దేవుని గూర్చిన వేదాంతశాస్త్రములో, క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని కార్యములన్నిటి యొక్క ప్రాథమిక లక్షణములను — సృష్టిలో దేవుని పాలుపంపులలో ఇమిడియున్న విషయములన్నిటిని — అధ్యయనం చేస్తారు.

శతాబ్దములుగా, దేవుని కార్యములు అనే అంశము రెండు ముఖ్య భాగములుగా విభజింపబడినది: సృష్టి కార్యము మరియు దైవకృత కార్యము. మొదటిగా దేవుని సృష్టి కార్యమును చూద్దాము.

# సృష్టి

దేవుడు *ఎక్స్ నిహిలో* లేక "శూన్యము నుండి" సృష్టిని చేసిన దాని మీద క్రమబద్ధ వేదాంతవేత్తలు ఎక్కువ దృష్టిని పెట్టారు. దేవుడు దానిని ఉనికిలోనికి తీసుకొని రాకుండా దేవుడు లేకుండా ఏది కూడా కలుగలేదని ఆది. 1:1; యోహాను 1:3; మరియు హెబ్రీ. 1:2 వంటి లేఖన భాగములు సూచించుచున్నాయి. కాబట్టి, ఇవాంజెలికల్ క్రైస్తవులు సమస్త విధములైన బహుదేవతావాదమును — దేవుళ్లు లేక దేవుళ్ల వంటి శక్తులు సృష్టి కార్యములో దేవునితో పాలుపంచుకున్నారని నమ్మే ప్రతి నమ్మకమును — ఖండించారు. మరియు వారు సర్వదైవమను వాదమును — దేవుని ఆయన సృష్టితో గుర్తించు ప్రతిదానిని — కూడా ఖండించారు. మరియు వారు ప్రతి విధమైన ద్వంద్వాదమును — మనము సృష్టి అని పిలచునది దేవునితో కూడా నిత్యత్వము నుండి ఉనికిలో ఉండినది అనే నమ్మకమును — కూడా ఖండించారు బదులుగా, ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము సృష్టి మరియు సృష్టికర్త మధ్య ఉన్న భిన్నత్వమును ఉన్నది ఉన్నట్లుగా అనుసరించింది.

అయితే క్రమబద్ధ వేదాంతశాస్త్రము సృష్టి యొక్క మొదటి క్షణమును దాటి వెళ్లి సృష్టిలో దేవుడు స్థాపించిన ఆరంభ రెండింతల విభజనతో వ్యవహరించింది. సృష్టి యొక్క ఈ రెండింతల విభజన కొలస్సీ. 1:16లో కనిపిస్తుంది, అక్కడ పౌలు ఈ విధముగా అంటున్నాడు:

> ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు [క్రీస్తుయందు] సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సీ. 1:16).

ఇక్కడ పౌలు క్రీస్తును సమస్తమును సృష్టించినవానిగా సంబోధించినట్లు మనము చూస్తాము. మరియు ఆది. 1:1లో కనిపించు ఆకాశము మరియు భూమి మధ్య సృష్టి యొక్క రెండింతల విభజనను అతడు సమర్థించాడు. అయితే పౌలు ముందుకు కొనసాగుతూ దృశ్య అదృశ్యమైన వాటి మధ్య కూడా భేదమును చూపాడు. సృష్టి యొక్క విభజన దేవుని గూర్చి "దృశ్య అదృశ్యమైన సమస్తము" యొక్క సృష్టికర్త అని మాట్లాడు ముఖ్యమైన విశ్వాస ప్రమాణములు మరియు ఒప్పుకోలుల ద్వారా ఉదహరించాడు.

ఇప్పుడు, మనము ముందుకు కొనసాగుటకు ముందు, యెషయా 66:1 వంటి లేఖన భాగములలో, ఈ రెండింతల విభజన యొక్క రెండు వైపులను లేఖనములు ఐక్యతలోనికి తీసుకొనివస్తున్నాయని మనము ప్రస్తావించాలి. అక్కడ ఇలా చదువుతాము:

> ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము (యెషయా 66:1).

ఈ లేఖన భాగము లేఖనములోని ప్రతి పేజీలోను అంతరంగముగా కనిపించు ఒక దృక్పథమును వివరించుచున్నది. ఫలితంగా, సృష్టి అనునది దేవుని సార్వత్రిక దేవాలయము లేక మందిరముగాను ఉన్నది, ఆకాశము పైన ఉన్నది మరియు భూమి క్రింద ఉన్నది, అదృశ్యమైనది పైన ఉన్నది మరియు దృశ్యమైనది క్రింద ఉన్నది.

పాత నిబంధనలో, ఇశ్రాయేలు దేవాలయము సృష్టి యొక్క ఈ రెండింతల సమకూర్పు ద్వారా రూపొందించబడినది. దానిలో ఒక అంతరంగమైన, పైకి లేపబడిన భాగము ఉండినది, దానిని అతి పరిశుద్ధ స్థలము అని పిలచేవారు. ఈ భాగము సృష్టి యొక్క పై భాగములో, అదృశ్య స్థానములలో దేవుని పరిపాలనకు ప్రాతినిధ్యం వహించింది. మరియు ఈ పైకి లేపబడిన భాగము చుట్టూ దేవాలయము యొక్క క్రింద భాగములు ఉండేవి, వాటిని పరిశుద్ధ స్థలము మరియు ప్రాంగణము అని పిలచేవారు. ఈ రెండు క్రింద స్థాయిలు క్రింద ఉన్న, దృశ్యమైన సృష్టికి ప్రాతినిధ్యం వహించాయి.

సృష్టి యొక్క ఈ సాధారణ రెండింతల దృక్పథము సృష్టి కొరకు దేవుడు కలిగియుండిన ఉన్నతమైన ఉద్దేశమును అర్థము చేసుకొనుటలో మనకు సహాయం చేస్తుంది. సులువుగా మాట్లాడితే, ఉన్నతమైన, అదృశ్యమైన స్థలములలో దేవుని మహిమకరమైన పరిపాలన క్రిందికి కూడా ప్రాకి ఒక దినాన దృశ్య లోకములోని ప్రతి కోణములోనికి వ్యాపిస్తుంది అనేది చరిత్ర యొక్క లక్ష్యమైయున్నది. మరియు తుదకు, పైన క్రింద ఉన్న ప్రతి సృష్టము ఆయనను నిరంతరము ఆరాధించునట్లు దేవుని మహిమ సృష్టి అంతటి మీద వ్యాపిస్తుంది. ఈ సాధారణ దృక్పథము దేవుని సృష్టి కార్యమును గూర్చి బైబిలు మనకు తెలియజేయుచున్న ప్రతిదానికి ఆధారముగా ఉన్నది.

> సర్వభూమి ఒక దృశ్యమైన రానున్న దేవుని దేవాలయముగాను, తోటగాను, స్థలముగాను మరియు సింహాసనముగాను మార్చబడుట మానవ చరిత్ర యొక్క లక్ష్యముగా ఉన్నది. మరియు ఇదే ఉద్దేశముతో ఆదికాండము 1 మరియు 2లో బైబిలు ఆరంభమవుతుంది, అక్కడ దేవుడు చాలా మంచిదిగా ఉన్న లోకమును సృష్టించాడు, కాని ఆయన సన్నిధి దృశ్యముగా కనిపించు ఒక తోటను ఆయన చేశాడు, మరియు అది ఒక పరిశుద్ధ స్థలముగా ఉండినది, మరియు తోటను వ్యాపింపజేయమని స్త్రీ పురుషులకు ఆజ్ఞాపించబడింది, మరియు ఆ విధముగా వారు లోకములో వ్యాపించి దానిని నింపి దానిని లోపరచుకొనవలసియుండినది. మరియు మనకు తెలిసినట్లే, పతనములో దేవుని ప్రణాళికకు అంతరాయం కలిగినది, అయినను తోటలో ఆయన చేసిన వాగ్దానము ద్వారా, స్త్రీ సంతతి సర్పము యొక్క తలను చితకద్రొక్కును అని చెప్పుట ద్వారా ఆ వాగ్దానము తుదకు నెరవేరినది. మరియు భూమి ఇక మీదట దేవుని మహిమ దాయబడిన స్థలము కాలేదుగాని, అది దేవుని మహిమతో నింపబడిన స్థానమయ్యింది.
>
> — రెవ. మైఖేల్ జే. గ్లోడో

సృష్టి యొక్క ఈ రెండింతల కార్యము చాలా ప్రాముఖ్యమైనది కాబట్టి, సృష్టి యొక్క ఉన్నతమైన, అదృశ్యమైన కోణములను మరియు క్రింద ఉన్న దృశ్యమైన కోణములను చూచుటకు కొంత సమయమును మనము కేటాయించాలి. మొదటిగా, దేవుడు సృజించిన వాటిలోని అదృశ్యమైన కోణములను చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అదృశ్యమైన కోణములు

ఆధునిక భౌతికవాదము క్రీస్తు అనుచరుల మీద ఎంతగా ప్రభావము చూపినదంటే, అనేక మంది గంభీరమైన వేదాంతశాస్త్ర విద్యార్థులు సృష్టి యొక్క అదృశ్య కోణములను గూర్చిన బైబిలు బోధనల మీద చాలా తక్కువ ఆసక్తిని చూపుతున్నారు. స్పష్టముగా ఉండుటకు, అనేక మంది నిజాయితీ గల విశ్వాసులు ఎక్కువగా అదృశ్యమైన దానితోనే తమ మనస్సులను నింపుకొనుచున్నారు. కాని, అధ్యయనములో, ఈ వ్యతిరేక తీవ్రతల నుండి మనము జాగ్రత్తగా ఉండాలి. సృష్టి కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికలో చాలా వరకు అదృశ్యమైన స్థలములలో ఆరంభమవుతుంది మరియు కొనసాగుతుంది. కాబట్టి, మనము దేవుని సిద్ధాంతమును అధ్యయనం చేయుచుండగా, వేదాంతవేత్తలు "ఆశ్చర్యకరమైన లోకము" అని తరచుగా పిలచుదాని మీద మన దృష్టిని నిలపాలి.

సృష్టి యొక్క ఉన్నతమైన అదృశ్యమైన కోణములను వర్ణించుటకు అనేక మార్గములు ఉన్నాయి. కాని మన ఉద్దేశముల కొరకు అదృశ్య స్థానముల యొక్క అమరికను మనము చూద్దాము. తరువాత, దానిలోని నివాసులను చూద్దాము. మొదటిగా ఆశ్చర్యకరమైన లోకము యొక్క అమరికను గూర్చి ఆలోచన చేద్దాము.

అమరిక. సృష్టిలోని ఈ కోణము యొక్క ప్రాథమిక బైబిలు పదము "ఆకాశము" లేక "ఆకాశములు." హెబ్రీ షమాయిం (שָׁמַיִם) మరియు గ్రీకు ఔరనోస్ (οὐρανός) రెండు కూడా "పరలోకము" లేక "పరలోకములు" అను అనువదించబడతాయి. అయితే ఈ పదములు కొన్నిసార్లు ఆధునిక ప్రజలు "గగనము" మరియు "అంతరిక్షము" అని పిలచువాటిని కూడా సంబోధిస్తాయి. కాబట్టి, ఆశ్చర్యకరమైన లోకమును గూర్చి మనము చేయు చర్చలో, అవి ఉన్నత స్థలములు — దేవుడు వాటిని గూర్చి అద్భుతకరమైన దర్శనములను ఇస్తే తప్ప స్థలములు మానవులకు అదృశ్యముగా కనిపించు స్థలములు — అని సంబోధించు వాటి మీద మాత్రమే మనము దృష్టి పెడదాము.

అదృశ్య ఆకాశముల యొక్క అమరికను గూర్చి లేఖనములు ఎక్కువ వివరణ ఇవ్వవు, కాని అవి చాలా క్లిష్టమైనవి అని మాత్రం అవి సూచిస్తాయి. ఉదాహరణకు, కీర్తనలు 104:3 వంటి లేఖన భాగములు దేవుని యొక్క పరలోక మేడగది లేక "పై గది"ని గూర్చి మాటలాడుచున్నవి. 1 రాజులు 8:30 మరియు ఇతర లేఖన భాగముల ప్రకారం, ఈ పరలోక గది "[దేవుని] నివాస స్థానమైన ఆకాశము," లేక "పరలోకము, [దేవుడు] సింహాసనాసీనుడైయున్న స్థలము" అని అనువదించవచ్చు. యెషయా 63:15 ఇదే పరలోక రాజభవనమును "మహోన్నతమైన నీ పరిశుద్ధ స్థలము" అని వర్ణించుచున్నది. దీనితో పాటుగా, 2 కొరింథీ. 12:2-4లో, పౌలు రబ్బునీల వేదాంతశాస్త్రములో నుండి మాట్లాడుతూ, "మూడవ ఆకాశము"ను గూర్చి మాట్లాడుతూ దానిని "వచింపశక్యము కాని పరదైసు" అని పిలచాడు. మరియు దీనిని మించి, ద్వితీ. 10:14; కీర్తనలు 115:16 మరియు అనేక ఇతర లేఖన భాగములు "మహాకాశము"ను గూర్చి మాట్లాడతాయి. అదృశ్య లోకము యొక్క అమరిక కొంత క్లిష్టమైనదని మరియు మన అవగాహనకు మించినదని ఇవి మరియు అనేక ఇతర బైబిలు భాగములు మనకు జ్ఞాపకము చేయుచున్నవి. అయినను, అదృశ్యమైన ఈ పరలోక స్థానములు దేవుని సార్వత్రిక రాజభవనములో ఉన్నతమైన, ఎన్నదగిన కోణములుగా అమర్చబడినవని ఇవి మరియు అనేక ఇతర లేఖన భాగములు సూచించుచున్నవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ క్లిష్టమైన అమరికను గుర్తించుటతో పాటుగా, సృష్టి యొక్క అదృశ్య కోణములలోని నివాసులను గూర్చి కూడా మనము గమనించవలసియున్నది.

నివాసులు. ఆకాశ నివాసులందరిలో అత్యంత మహిమగలవాడు దేవుడు అని చెప్పనవసరము లేదు. ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఆకాశము దేవుడు తన సంపూర్ణ స్వతంత్ర శ్రేష్టతతో ఉండు స్థలమని అనేక మంది అనుకుంటారు. అయితే ఇది నిజము కానే కాదు. ఆకాశము కూడా సృష్టిలో ఒక భాగమే. అది ఒక మితమైనది, తాత్కాలికమైనది మరియు మార్పుచెందునది. ఆకాశము దృశ్యమైన లోకమునకు పైన ఉన్నప్పటికీ, అది కూడా దేవుడు ఆయన సృష్టిలో పాలుపంచుకొను ఒక స్థలమైయున్నది. ఇప్పుడు, 1 రాజులు 8:27లో, దేవుడు ఎంత స్వతంత్ర శ్రేష్టత గలవాడంటే ఆయనను "మహాకాశములు కూడా పట్టజాలవు" అని సొలొమోను ప్రకటించాడు. అయితే, అదే ప్రార్థనలో, ఆకాశము దేవుని సింహాసనము — దేవుడు ఆయన ప్రజల ప్రార్థనలను ఆలకించి జవాబులు ఇచ్చు స్థలము — అని కూడా సొలొమోను మాట్లాడాడు. కాబట్టి, ఆకాశము దేవుడు మితమైన సృష్టిలోనికి ప్రవేశించి సింహాసనము మీద కూర్చుని ఆకాశ నివాసులతో పాలుపంచుకొను స్థలము. దీనిని మనము యోబు 1:6-12; దానియేలు 7:9-11; మరియు లూకా 22:31 వంటి లేఖన భాగములలో చూడవచ్చు. దేవుని ఆకాశ సింహాసనము దృశ్య లోకము కంటే ఉన్నతముగా ఎత్తబడియున్నది. అయినను అది సృష్టిలో ఒక భాగమైయున్నది. "వెలుగు కలుగును గాక" అని దేవుడు చెప్పిన చరిత్ర యొక్క ఆరంభము నుండే, ఆయన తన ఆకాశ సింహాసనము నుండి సృష్టి యొక్క రాజుగా చరిత్రను శాసించాడు.

అయితే ఉన్నతమైన అదృశ్యమైన స్థలములలో దేవుడు మాత్రమే ఉండడు. ఉదాహరణకు, భౌతిక జీవులు ఆకాశములోనికి ప్రవేశించుట చాలా అరుదు అయినప్పటికీ అది అసాధ్యము కాదు. అపొ. 2:31-33 ప్రకారం, యేసు తన మహిమగల భౌతిక శరీరము ద్వారా తన తండ్రియైన దావీదు సింహాసనమునకు ఎక్కి వెళ్లెనని మనకు నిశ్చయముగా తెలుసు. మరియు ఇప్పుడు ఆయన పరలోక సింహాసనమందు ఆయన తండ్రి యొక్క కుడి చేతి ప్రక్క కూర్చొనియున్నాడు.

అయితే చాలా వరకు, ఆకాశము ఆత్మీయ జీవులతోను, నమ్మకమైన వెళ్లిపోయిన ఆత్మలతోను నిండియున్నది. వారు మరియు వారి కార్యములు అద్భుతమైన దర్శనముల ద్వారా మినహా అదృశ్యముగానే ఉంటాయి. వారు మత్తయి 8:16 మరియు హెబ్రీ. 1:14లో "ఆత్మలు" అని మరియు కీర్తనలు 29:1 మరియు కీర్తనలు 89:6లో "దేవుని కుమారులు" అని పిలువబడిరి; కీర్తనలు 89:5, 7 మరియు జెకర్యా 14:5లో "పరిశుద్ధులు" అని; దానియేలు 4:13 మరియు కీర్తనలు 91:11లో "సందేశకులు" అని పిలువబడిరి; మరియు కీర్తనలు 148:2 మరియు దానియేలు 8:10 వంటి చోట్ల "సైన్యములు" లేక "సమూహములు" అని పిలువబడిరి. కీర్తనలు 82 ప్రకారం, ఈ ఆత్మలలో కొన్నిటికి భూమి మీద ఉన్న దేశముల యొక్క బాధ్యత ఇవ్వబడినది. గబ్రియేలు మరియు మిఖాయేలు దేవదూతలలో ప్రాముఖ్యమైన నాయకులు, మరియు వారు దేవుని ఏర్పరచుకొనబడిన ప్రజల కొరకు దేవునికి పరిచర్య చేయువారు. కెరూబులు దేవుని పరిశుద్ధతకు బంట్రోతులుగా ఉన్నారు, మరియు సెరాపులు దేవుని సింహాసనము ఎదుట పరిచర్య చేయుచున్నారు.

మిగిలిన సృష్టి వలెనె, ఆకాశములోని ఆత్మలు అన్ని మొదట మంచిగానే సృజించబడినవని లేఖనములు మనకు బోధించుచున్నవి. 1 తిమోతి 5:21లో, దేవుని కృప ద్వారా నమ్మకముగా ఉండిన ఆత్మలు "ఏర్పరచుకొనబడిన దేవదూతలు" అని పిలువబడినవి. అయితే ఇతర ఆకాశ ఆత్మలు దేవుని

మీద తిరుగుబాటు చేసినవి. దీనిని మనము యోహాను 8:44; 1 తిమోతి 3:6; 2 పేతురు 2:4; మరియు యూదా 6 వంటి వాక్య భాగములలో చూడవచ్చు. ఈ దేవదూతల తిరుగుబాటును గూర్చి మన యొద్ద ఎక్కువ సమాచారము లేదు, కాని అది చాలా విస్తృతంగా జరిగినది అని, మరియు సాతాను — మరియు ఇతర ఆత్మలు కూడా — ఆదాము హవ్వల శోధనకు ముందే తిరుగుబాటు చేశారని మాత్రమే మనకు తెలుసు. విరోధి అయిన సాతాను — దయ్యము లేక నేరములు మోపువాడు అని కూడా పిలువవచ్చు — మరియు దయ్యములు, అధిపతులు, అధికారులు మరియు శక్తులు అని పిలువబడు ఇతర దుష్ట శక్తులు తరచుగా పరలోక సింహాసనములో పాలుపంచుకుంటాయని యోబు 1:6-12; కీర్తనలు 82; మరియు 2 దిన. 18:18-22 వంటి వాక్య భాగాములు సూచించుచున్నవి. వారు పరలోక సింహాసనము దగ్గర సేవిస్తారు మరియు భూమి మీద దేవుని చిత్తమును చేస్తారు గాని, ఒక దుష్ట ఆలోచనతో చేస్తారు.

కాని సాతాను మరియు ఇతర దుష్ట శక్తులు పరలోక సింహాసనము యొద్ద నిరంతరము సేవించరు. బదులుగా, వారి కొరకు దేవునికి తిరుగుబాటు చేసిన మానవులతో పాటుగా ఒక నిత్య తీర్పు స్థలము ఏర్పాటు చేయబడినది.

> ఇక్కడ మనము దేవదూతల లోకమును గూర్చి మాట్లాడుచున్నాము; మనము ఆకాశము మరియు ఆకాశ నివాసులను గూర్చి ఆలోచన చేయుచున్నాము. కాని దానిలో మనము ఈ లోక శక్తులను, అనగా పడిపోయిన దూతలైన దయ్యపు శక్తులను కూడా జోడించుచున్నాము. మరియు సత్యమేమిటంటే దేవునికి మంచి దూతల మీద ఎంత అధికారమైతే ఉన్నదో పడిపోయిన దూతల మీద కూడా అదే అధికారము ఉన్నది... మరియు పడిపోయిన దూతలకు మంచి దూతల కంటే ఎక్కువ స్వాతంత్యము ఉన్నదని మనము చాలా సార్లు అనుకుంటాము, ఎందుకంటే మంచి దేవదూతలు పరలోకములో దేవుని యొక్క నిత్యమైన శాసనములో ఉన్నారు మరియు ఆయనకు సేవ చేయుచున్నారు, కాని పడిపోయిన దూతలు ఈ భూమి మీద వారు చేయగలిగినంత దుష్టత్వమును జరిగించుచున్నారు. అయితే ఇక్కడ బైబిలు జవాబు చాలా స్పష్టముగా ఉన్నది: పడిపోయిన దూతల మీద దేవునికి సంపూర్ణ అధికారము ఉన్నది; దేవుడు వాటికి అనుమతినిచ్చాడు కాబట్టే అవి చేయుచున్న ప్రతిదానిని చేయుచున్నవి... మరియు సాతాను చేయు ప్రతిది, లేక ప్రకటన 13:5-8లో మీరు చూచునట్లు, మృగము, అంత్య క్రీస్తు అన్ని కూడా చరిత్ర అంతటిలో చేయు ప్రతిది దేవుడు అనుమతి ఇచ్చాడు కాబట్టే చేయుచున్నవి మరియు దేవుని నామమును కూడా దూషించుచున్నవి. కాబట్టి, పతనమైన లోకము మీద కూడా దేవుడు సంపూర్ణ అధికారము కలిగియున్నాడు, మరియు ఆకాశములో కూడా దేవుడు సంపూర్ణ అధికారము కలిగియున్నాడు.
>
> — డా. గ్రాంట్ ఆర్. ఆస్బోర్న్

దేవుని సృష్టి యొక్క అదృశ్య కోణములను ఇప్పటి వరకు మనము పరిగణించాము గనుక, ఇప్పుడు దేవుని సృష్టి యొక్క దృశ్యమైన కోణములను, అనగా మీరు నేను భాగమైయున్న భౌతిక లోకమును గూర్చి చూద్దాము.

## దృశ్యమైన కోణములు

మనము అదృశ్యమైన స్థానములను చూసిన విధంగానే దేవుని సృష్టిలోని దృశ్యమైన కోణముల యొక్క బైబిలు వివరణను చూద్దాము. మొదటిగా, దృశ్యమైన లోకము యొక్క సాధారణ అమరికను చూద్దాము. మరియు రెండవదిగా, ఈ లోక నివాసులను గూర్చి చూద్దాము. మొదటిగా సృష్టిలోని దృశ్యమైన కోణముల యొక్క అమరికను చూద్దాము.

మనము ఇంతకు ముందు తెలియజేసినట్లు, లేఖనములు సృష్టియంతటిని దేవుని సార్వత్రిక రాజభవనముగాను లేక దేవాలయముగాను చూపుతాయి. మరియు శతాబ్దములుగా, ఆయన రాజభవనములోని దృశ్యమైన వాటిని దేవుడు అమర్చిన విధానమును కనుగొనుట కొరకు క్రమబద్ధ వేదాంతవేత్తలు ఆదికాండము యొక్క మొదటి అధ్యాయముల వైపుకు చూశారు. ఆది. 1:2 ప్రకారం, దృశ్యమైన లోకము ప్రారంభములో "శూన్యముగాను నిరాకారముగాను" ఉండినది. మొదటి వారము చివరికి, ఆదికాండము 2:1-3లో, దేవుడు సృష్టి యొక్క ప్రారంభ రమ్యమైన అమరికను పూర్తి చేశాడు. మరియు ఆయన తన పరలోక సింహాసనము మీద విశ్రాంతి తీసుకున్నాడు. అయితే, దృశ్యమైన లోకము యొక్క ఈ ఆదిమ అమరిక ఏమిటి?

సరే, ఆది. 1 ప్రకారం, మొదటి దినమున దేవుడు ఆయన రాజభవనము యొక్క దృశ్యమైన స్థలములలో రాత్రి పగలును, లేక వెలుగును చీకటిని స్థాపించాడు. రెండవ దినమున, దేవుడు ఆకాశమును సముద్రమును సృజించాడు. మరియు మూడవ దినమున, దేవుడు ఆరిన నేలను ఆయన సార్వత్రిక రాజభవనము యొక్క నేల మీద మొక్కలను మొలిపించాడు.

> సరే, మీరు లోకమును పరిశీలన చేసినప్పుడు లోకమును సృష్టించుటలో దేవుడు ఉపయోగించిన అమోఘమైన జ్ఞానము మరియు శక్తిని మీరు చూడగలరు. దాని రూపు, దూరములు మొదలగునవన్ని అమోఘముగా ఉండినవి. మన నక్షత్ర వీధులు, మనకు కొన్ని వందల వేల నక్షత్ర వీధులు కలవు... సమస్తము ఎంతో అమోఘముగా సృజించబడినది, మరియు దేవుని జ్ఞానము వాటిలో స్పష్టముగా కనబడినది. మరియు దేవుడు వీటన్నిటిని శూన్యములో నుండి సృజించాడు... ఆయన అమోఘమైన జ్ఞానము మరియు శక్తి సృష్టి అంతటిలోను, లోకములోనూ సమస్తములోను స్పష్టముగా కనబడినది.
>
> — డా. ఫ్రాంక్ బార్కర్

దృశ్యమైన లోకము యొక్క ఈ అమరికను మనస్సులో ఉంచుకొని, దేవుని సృష్టిని గూర్చిన బైబిలు కథనములు దృశ్యమైన లోక నివాసుల మీద ఎలా దృష్టి పెట్టుచున్నవో చూద్దాము.

ఇప్పుడు, కొన్ని సార్లు, పరలోకములో ఉన్న దైవిక రాజు యొక్క ఉద్దేశములను నెరవేర్చుట కొరకు దృశ్యమైన లోకములో అదృశ్య ఆకాశములలో నివారించు నివాసులు ప్రత్యక్షమవుతాయి. మరియు బైబిలు చరిత్రలో ఇలాంటి దైవ ప్రత్యక్షతలను గూర్చి అనేక కథనములు కలవు. ఆయన ఏదేను వనములో ఆదాము హవ్వలకు ప్రత్యక్షమయ్యాడు. ఆయన ఇశ్రాయేలుకు దర్శనములు మరియు స్వప్నముల యందు, అగ్ని మరియు మేఘ స్థంభముల ద్వారా ప్రత్యక్షమయ్యాడు. మరియు అవును, క్రొత్త నిబంధన బోధించుచున్నట్లుగా, దేవుడు క్రీస్తు యొక్క నరావతారము ద్వారా మరియు ఆయన భూలోక పరిచర్య ద్వారా ప్రత్యక్షమయ్యాడు.

అయితే ఆదికాండము యొక్క మొదటి అధ్యాయము ప్రాథమికముగా భౌతిక లోకములో సాధారణముగా కనిపించు సామాన్య నివాసులను గూర్చి మాట్లాడుతుంది. ఉదాహరణకు, మొదటి దినమున, దేవుడు వెలుగును మరియు చీకటిని పేరు చేశాడు. తరువాత, నాల్గవ దినమున, పగలును రాత్రిని శాసించుట కొరకు ఆయన సూర్య చంద్రులను చేశాడు. రెండవ దినమున, దేవుడు దృశ్యమైన ఆకాశమును సముద్రములను చేశాడు. తరువాత, ఐదవ దినమున వాటిని ఆక్రమించుకొనుటకు సముద్ర జీవులను మరియు పక్షులను చేశాడు. మూడవ దినమున దేవుడు ఆరిన నేలను మరియు మొక్కలను సృజించాడు. తరువాత, ఆరవ దినమున ఆయన జంతువులను మరియు మనుష్యులను దానిలో ఉంచాడు. ఈ దృశ్యమైన లోక నివాసులందరు సృష్టి కొరకు దేవుడు కలిగియున్న ఉద్దేశములను నెరవేర్చుట కొరకు ముఖ్యమైన పాత్రలను పోషిస్తారు. కాని ఆది. 1:26-31 ప్రకారం, దేవుని రూపులోను పోలికెలోను ఉండు ప్రత్యేకమైన పాత్ర కేవలం మానవులకు మాత్రమే ఇవ్వబడినది. ఆది. 1:28లోని మాటలను వినండి:

> దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).

> కాబట్టి, స్త్రీ పురుషులిద్దరు దేవుని పోలికెలో సృజించబడుట అంటే మానవాళి కొరకు దాని ప్రాముఖ్యత ఏమిటి? దీని యొక్క అసలు అర్థమును గూర్చి వేదాంతవేత్తల మధ్య గొప్ప వాదములు ఉన్నవి, కాని సిరియాలోని టెల్ ఫకరియ దగ్గర చేసిన తవ్వకాలలో వెలువడిన ఒక నాయకుని యొక్క ప్రతిమను గూర్చి పాత నిబంధన పండితులకు తెలుసు, మరియు అది ఆ ప్రతిమను ఒక నాయకుని యొక్క "రూపు మరియు పోలికె..." అని పిలుస్తుంది. కాబట్టి ఆదికాండము 1 మీద ఇది ఎలాంటి వెలుగును చూపుతుంది అంటే, దేవుని రూపములో ఉన్నవారిగా మానవులు దేవుని కొరకు ప్రతిమలుగా లేక లోకము యొక్క నిజమైన రాజుయైన దేవుని యొక్క ప్రతినిధులుగా ఉన్నారు. కాబట్టి, నేను "పోలికెలో ఉన్నవారు" అని ఆలోచన చేసినప్పుడు, వారిని గూర్చి సృష్టిని సంరక్షించుచుండగా ఈ లోకములో దేవుని ప్రతిబింబించు ఆయన ప్రతినిధులని ఆలోచన చేస్తాను.
>
> — ఆండ్రూ అబెర్నెతి, Ph.D.

ఆదికాండము యొక్క రెండవ అధ్యాయము వివరించుచున్నట్లు, ఆదియందు దేవుడు ఆదాము హవ్వలను ఏదేను వనములో ఉంచాడు. ఈ భూలోక పవిత్రమైన తోట ఎంత పరిపూర్ణముగాను, రమ్యముగాను, పరిశుద్ధముగాను ఉండినదంటే దేవుడు ఆయన దృశ్యమైన మహిమలో ఎల్లప్పుడూ ప్రత్యక్షమయ్యేవాడు. కాని ఈ తోట యొక్క పరిపూర్ణత, అందము మరియు పరిశుద్ధత భూదిగంతముల వరకు వ్యాపించాలనేది చరిత్ర యొక్క లక్ష్యమైయుండినది. ఈ విధముగా, ఆయన నిరంతర మహిమ నిమిత్తము దేవుని దృశ్యమైన మహిమ ప్రతి స్థలములో కనిపించియుండేది. మరియు దేవుని మహిమ మరియు పరిశుద్ధత లోకమంతా వ్యాపించుట కొరకు ప్రాథమికమైన సాధనము ఈ మానవ జాతియే — దేవుని రూపము మరియు పోలికె. దేవుని యొక్క కృపగల పురికొల్పు ద్వారా, ప్రతి ఆత్మీయ మరియు భౌతిక విరోధికి వ్యతిరేకముగా దేవదూతలు చేసిన పరిచర్య ద్వారా, మానవజాతిలో విమోచింపబడినవారు దేవుని పరిచర్యలో చరిత్ర యొక్క ఉద్దేశమును నెరవేర్చవలసియుండినది.

ఇందు వలనే లేఖనము మరియు ఇవాంజెలికల్ క్రమబద్ధ వేదాంతశాస్త్రము దేవుని యొక్క పరిపూర్ణమైన పోలికెగాను రూపముగాను క్రీస్తు పాత్ర మీద ఎక్కువ ఉద్ఘాటనను పెడతాయి. ఆయన తాను విమోచించిన ప్రజల పాపముల కొరకు వెల చెల్లించుట మాత్రమే కాదుగాని, క్రీస్తు క్రొత్త ఆకాశమును మరియు క్రొత్త భూమిని చేయుటకు వచ్చునప్పుడు, ఆయన లోకమును దేవుని యొక్క పరిశుద్ధమైన రూపములతో నింపి సమస్తమును నూతనపరుస్తాడు. ప్రతి సృష్టము దేవుని ఆరాధించునట్లు సృష్టి యొక్క అదృశ్యమైన *మరియు* దృశ్యమైన స్థలములలో దేవుని దృశ్యమైన మహిమ కనబడుతుంది. ఫిలిప్పీ. 2:9-11లో పౌలు ఇలా వ్రాశాడు:

> అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ. 2:9-11).

సృష్టి యొక్క అమరిక మరియు దానిలోని నివాసులు చరిత్రలో దేవుని కార్యముల కొరకు రంగమును ఎలా సిద్ధము చేస్తాయో చూసిన పిమ్మట, దేవుని దైవకృతము క్రింద చరిత్ర వివృతమగుట వైపుకు మనము తిరగాలి.

## దైవకృతము

ల్యాటిన్ వేదాంతశాస్త్ర పదమైన *ప్రొవిడెన్షియ* దేవుడు తన నిత్యమైన ప్రణాళికను సృష్టిలో జరిగించుచుండగా ఆయన ఇచ్చు "సమృద్ధి," "కొనసాగింపు," లేక "సంరక్షణ"ను గూర్చి మాట్లాడుతుంది. మీరు ఊహించగలుగుచున్నట్లు, దైవకృతములో అనేక కార్యములు ఇమిడియున్నాయి ఎందుకంటే దేవుని కొనసాగించు శక్తి ఎల్లవేళల అన్నిటిని ఎత్తిపట్టుకొనుచున్నది. దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము కాకుండా క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని ఇతర అంశములు దేవుని దైవకృతము యొక్క కొన్ని విషయముల మీద, ముఖ్యముగా చరిత్రలో దేవుడు పాపము మరియు రక్షణకు స్పందించు విధానము మీద దృష్టి పెడతాయి. కాని దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము చరిత్ర అంతటిని గూర్చి తెలుపు దేవుని

దైవకృతము యొక్క పద్ధతుల మీద దృష్టి పెడుతుంది, అవి ఆయన సృష్టిలోని ప్రతి కోణము మీద దేవుడు చూపు శ్రద్ధను గూర్చిన పద్ధతులు.

> "దైవకృతము" అనే పదము వాస్తవముగా ల్యాటిన్ భాష నుండి వెలువడింది మరియు దాని అర్థము ముందుగానే చూచుట లేక ముందుగానే గమనించుట, కాని దాని యొక్క తుది అర్థము సృష్టి అంతటిపైన దేవుడు పైవిచారణ చేస్తున్నాడు, ఆయన పైనుండి చూస్తున్నాడు, కనిపెట్టుచున్నాడు మరియు సంరక్షిస్తున్నాడు... దైవకృతము అనే అంశము అనేక ఇతర ప్రాముఖ్యమైన సిద్ధాంతములతో ముడిపడియున్నది మరియు దేవుడు మనలను ఏ విధముగా సంరక్షించుచున్నాడో తెలుసుకొనుటలో క్రైస్తవులు దురదృష్టవశాత్తు విఫలమయ్యారని నేననుకొనుచున్నాను. ఆయన తన సృష్టిని గూర్చి చింతించుచున్నాడు... మరియు అది ఆదరణ కలిగిస్తుంది. అది దేవుని మంచితనమును గూర్చిన ఒక భావననిస్తుంది మరియు ఆయన దూరముగా ఉన్న దేవుడు కాదు, ఆయన కోపముగల దేవుడు కాదు, ఆయన సమకూర్చుటలో ఆనందించు దేవుడు, మరియు ఆయన చేయు దానిని ఎరిగియున్న దేవుడాయన మరియు ఆయన తన ఉద్దేశముల ప్రకారమును ప్రణాళికల ప్రకారమును సమస్తమును నడిపించు దేవుడైయున్నాడు.
>
> — రెవ. డా. లెవీస్ వింక్లర్

మనము ఇంతకు ముందు పాఠంలో ప్రస్తావించిన వ్యత్యాసము మీద ఆధారపడుతూ సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని దైవకృతముల యొక్క పద్ధతులను అధ్యయనం చేశారు. ఒక వైపు, వారు దేవుని మొదటి కారకముగా సంబోధించారు, ఆయన నేడు చరిత్రలో జరుగుచున్న సమస్తమునకు మూల కారణమైయున్నాడు. మరొక వైపు, సృష్టి యొక్క పలు కోణములను వారు రెండవ కారకములుగా సంబోధించారు — చరిత్రలో సన్నివేశములు జరుగుటకు కూడా కారణమైన దృశ్య అదృశ్య స్థలముల యొక్క కొన్ని కోణములు.

దేవుని దైవకృత కార్యములో ఉన్న ఈ వ్యత్యాసమును గూర్చి అనేక విషయములను మనము చెప్పవచ్చు. అయితే సమయము పరిమితముగా ఉన్నందువలన, రెండు ముఖ్యమైన విషయములను మాత్రమే మనము చూద్దాము. మొదటిగా, రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యతను మనము చూద్దాము. మరియు రెండవదిగా, దేవునికి మరియు రెండవ కారకములకు మధ్య జరుగు సంకర్షణను మనము చూద్దాము. రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యతను మొదట చూద్దాము.

## రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యత

"దైవకృతము నుండి" అనే పేరు పెట్టబడిన వెస్ట్మిన్స్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్ లోని ఒక భాగముతో ఆరంభించుట ఉపయోగకరముగా ఉంటుంది. ఐదవ అధ్యాయం, రెండవ పేరాలో మనము ఈ మాటలను చదువుతాము:

దేవుని యొక్క భవిష్యద్ జ్ఞానము మరియు శాసనము యొక్క అనుబంధములో, మొదటి కారకములో సమస్తమును మార్పులేకుండా మరియు విఫలము కాని విధముగా ఉనికిలోనికి వస్తాయి; అయినను, అదే దైవకృతముతో, రెండవ కారకముల యొక్క స్వభావము ద్వారా ఆయన వాటిని అవసరము కొలది, స్వతంత్రంగాను లేక అనిశ్చితిగాను పడిపోవునట్లు ఆయన వాటికి ఆజ్ఞ ఇస్తాడు.

ఇక్కడ మనము చూచుచున్నట్లుగా, దేవుని ప్రణాళిక కొరకు మనము మధ్యేవాద ఇవాంజెలికల్ దృక్పథములని పిలచిన వాటిని ఉద్ఘాటిస్తూ ఈ పేరా ఆరంభమవుతుంది. "మొదటి కారకమైన దేవుని భవిష్యద్ జ్ఞానము మరియు శాసనము యొక్క అనుబంధములో," "సమస్త విషయములు మార్పులేనివిగాను, విఫలము కానివిగాను ఉనికిలోనికి వచ్చాయనే" సత్యము వైపుకు అది ఆసక్తిని మళ్ళిస్తుంది. ఇంతకు ముందు మనము చర్చించినట్లు, చరిత్రలోని ప్రతి సన్నివేశము దేవుని యొక్క సమగ్రమైన, నిత్యమైన మరియు విఫలముకాని ప్రణాళిక ఆధారముగా జరుగుతుంది అని లేఖనములు బోధిస్తున్నాయి. అయితే చాలా సార్లు, ఇక్కడ *విశ్వాస ప్రమాణము* జోడించు విషయమును గుర్తించుటలో క్రీస్తు అనుచరులు విఫలమవుతారు. సమస్త విషయములు "రెండవ కారకముల యొక్క స్వభావము ఆధారముగా దారిలో పడాలని" దేవుడు ఆజ్ఞాపించుచున్నాడని అది ప్రకటిస్తుంది. ఈ వ్యక్తీకరణ మధ్యకాలీక ఛాత్రవాదుల మధ్య కొన్ని క్లిష్టమైన వాదములకు దారి తీసింది మరియు అది నేటికి కూడా కొనసాగుతుంది. ఈ వాదముల యొక్క వివరములు మన పాఠ పరిధికి వెలుపల ఉన్నాయి. కాని ఈ విషయము యొక్క క్లుప్త సారాంశమును మేము మీకు ఇస్తాము.

శతాబ్దములుగా, సమస్త విషయములకు దేవుడు కేవలము మొదటి కారకము మాత్రమే కాదుగాని, ఆయన *మాత్రమే ఏకైక* కారకమని అనేక మంది వేదాంతవేత్తలు మరియు తత్వవేత్తలు తర్కించారు. ఇది సృష్టిలోని ప్రతి వస్తువు ఒక నిర్జీవమైన తోలుబొమ్మ వలె ఉన్నట్లు సమస్త చారిత్రిక సన్నివేశములు దేవుడు ఒక గొప్ప సార్వత్రిక తోలుబొమ్మలను ఆడించువానిగా ఉన్నట్లు ఆయన సృష్టిలో జరిగించు కార్యముల ద్వారా పుట్టుకొస్తుంది. ఈ అభిప్రాయములో, దేవుడు వ్యక్తిగతముగాను సూటిగాను కార్యములు చేయని యెడల, ఏది కూడా జరగదు. దేవుడు దానికి ఆ విధముగా తిరుగుటకు అనుమతి ఇచ్చాడు కాబట్టి, భూమి సూర్యుని చుట్టు దీర్ఘవృత్తాకారములో తిరుగుతుంది. దేవుడు వ్యక్తిగతముగా ఎదుగుటకు అనుమతినిచ్చాడు కాబట్టి చెట్లు ఎత్తుగా ఎదుగుతాయి. దేవుడు ప్రతిదానిని స్వయంగా కదుపుతున్నాడు కాబట్టి జంతువులు నడుచుచున్నవి మరియు చేపలు సముద్రములో ఈదుచున్నవి. మరియు ఈ అభిప్రాయములో, దేవుడు వాటి కొరకు ఈ ఎంపికలు చేస్తాడు కాబట్టి, మానవులు మరియు అదృశ్య శక్తులు మంచి మరియు కీడు చేయుట కొరకు పూనుకుంటారు.

ఇప్పుడు, దేవుడు సమస్త సృష్టిని కొనసాగించుచున్నాడు అను మాట సత్యమే. అపొ. 17:28లో పౌలు చెబుతున్నట్టుగా, "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము." కాని మనము ముందు చూడబోవుచున్నట్టుగా, కార్యములను చేయుటకు దేవుడు పూనుకొనునంత వరకు సృష్టి ఊరకనే ఆగియుండదు. బదులుగా, అవి చారిత్రిక సన్నివేశములకు ప్రాముఖ్యమైన రెండవ కారకములుగా నిజాయితీతో పనిచేయుట కొరకు సృష్టిలోని పలు కోణములకు దేవుడు అనేక సామర్థ్యములను ఇచ్చాడని లేఖనములు బోధించుచున్నవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఉదాహరణకు, దేవుడు సమస్త విషయములకు మొదటి కారకమే, కాని ఆయన రెండవ కారకములను కూడా ఉపయోగిస్తాడు, స్థాపిస్తాడు, మరియు ఉద్ఘాటిస్తాడు అని వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ చెప్పినప్పుడు దానిలో ఉన్న అర్థము ఏమిటి. మరియు ఈ విధముగా, ప్రజలు చేయునది నిజముగా ప్రాముఖ్యమే అని తెలియపరచుటకు ఈ భాష జాగ్రత్తగా ఉపయోగించబడినది; కాబట్టి, "కారకము" అనే పదము దానికి ఇవ్వబడింది, కాని దేవుడు మాత్రమే సార్వభౌముడైయున్నాడు, కాబట్టి "రెండవది" దానిలో ఉంచబడింది... దేవుడు మొదటి కారకమైయున్నాడు. కృపకు మాధ్యమములైన — ప్రసంగము, బైబిలు ధ్యానము, సాక్ష్యము, సువార్త ప్రకటన, ప్రార్థన, ప్రభువు బల్ల, బాప్తిస్మము — వంటి మనము హత్తుకొనువాటినన్నింటిని దేవుడు రెండవ కారకములుగా ఉంచాడు. కాబట్టి, మనము నాటుతాము, మనము నీరు పోస్తాము, కాని దేవుడు వృద్ధిని ఇస్తాడు. ప్రతి రైతు దీనిని అర్థము చేసుకుంటాడు. ఒక రైతు విత్తనములు జల్లుతాడు, అక్కడ మట్టి ఉంది, అక్కడ విత్తనము ఉంది, మరియు ఇప్పుడు ఏమి జరుగుతుంది? అతడు దానిని ఎదుగునట్లు చేయలేడు. కేవలం దేవుడు మాత్రమే దానిని వృద్ధి చేయగలడు. కాని దేవుడు అతడు ఉపయోగించవలసిన మాధ్యమములను ఇచ్చాడు: రెండవ కారకములు, మొక్క మరియు నీరు.
>
> — డా. హ్యారి ఎల్. రీడర్ III

సృష్టిలోని అంశములు చారిత్రిక కారకములుగా పని చేయు మూడు మార్గములను గూర్చి తెలియజేస్తూ కన్ఫెషన్ దీనిని స్పష్టము చేసిన విధానమును వినండి. అవి "అవసరము కొలది, స్వతంత్రంగాను లేక అనిశ్చితిగాను" ఆ విధముగా చేస్తాయి. ఈ పదముల యొక్క అర్థమును విడమరచి చూద్దాము.

మొదటి స్థానంలో, అవి "అవసరమైనవి"గా పని చేయుచుండగా చరిత్రలో రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యతను మనము చూడగలుగుతాము. క్లుప్తంగా, "అవసరముగా" అనే పదము దేవుని ఉద్దేశములను యాంత్రికముగా, లేక ప్రకృతి నియమానుసరముగా నెరవేర్చుటకు దేవుని సృష్టిలోని అనేక విషయములు పని చేయు విధానములను సంబోధిస్తుంది. సూర్య రశ్మి భూమిని వేడిగా చేస్తుంది. భూమి యొక్క గురుత్వాకర్షణ శక్తి వస్తువులను భూమి మీద పడునట్లు చేస్తుంది. రసాయనిక ప్రతిచర్యలు కొన్ని పరిణామాలను కలుగజేస్తాయి. అప్రయత్నపూర్వకమైన జీవశాస్త్ర ప్రక్రియలు ఊహించదగిన యాంత్రికమైన ప్రభావములను కలిగిస్తాయి. ఈ విధంగా ఈ జాబితా పెరిగిపోతూనే ఉంటుంది. ఆదికాండము 8:22 ఊహించదగిన పగలు రాత్రి, వేడి చలి, వేసవి కాలము శీతాకాలములను గూర్చి మాట్లాడుచున్నట్లే, అవసరమైన పరస్పర అనుబంధముల ద్వారా చరిత్రను దాని యొక్క లక్ష్యముల వైపుకు లెక్కింపలేనన్ని రెండవ కారకములు నెట్టునట్లు దేవుడు సృష్టిని అమర్చాడు.

రెండవ స్థానములో, రెండవ కారకముల యొక్క అవసరము లేక యాంత్రికమైన విధులు ఎంత ప్రాముఖ్యమైనప్పటికీ, అవి పనులను "స్వతంత్రం"గా జరుగుటకు కూడా అనుమతి ఇస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

"స్వతంత్రముగా" అనే పదము యాంత్రికముకాని రెండవ కారకము యొక్క విధులను సంబోధిస్తుంది. రెండవ కారకములు "స్వతంత్రంగా" పని చేస్తాయి, ఏలయనగా వాటి కార్యముల యొక్క పరిణామములు రెండవ కారకములు ఆశించినవే కావలసిన అవసరము లేదు. దేవుడు పరిణామములన్నిటి మీద సంపూర్ణ నియంత్రణ కలిగియున్నాడు, కాని రెండవ కారకముల యొక్క దృష్టికోణములో, వాటి కార్యముల యొక్క అనేక ఫలితములు యాదృచ్ఛికముగాను, అజాకరూకమైనవిగాను, లేక అనుకోకుండా సంభవించినవిగాను ఉన్నవి. ఉదాహరణకు, నిర్గమ. 21:13 వంటి లేఖన భాగములు అనాలోచితముగా చేయు పాపములను గూర్చి మాట్లాడతాయి. "యాదృచ్ఛికముగా" వేయబడిన బాణము రాజైన ఆహాబుకు తగిలెనని 1 రాజులు 22:29-34 చెబుతుంది. రెండవ కారకముల యొక్క స్వతంత్ర లేక అనాలోచితమైన పరిణామములు దేవుని దైవకృతములో ఎంతో ప్రాముఖ్యమైనవని లేఖనములు తరచుగా గుర్తిస్తాయి.

మూడవ స్థానంలో, రెండవ కారకములు దేవుని దైవకృతములో అవసరముగాను మరియు స్వాతంత్రముగా మాత్రమే పని చేయవుగాని, "అనిశ్చితము"గా కూడా పని చేస్తాయని *కన్ఫెషన్* తెలియజేస్తుంది. "అనిశ్చితము" అనే పదము మానవులు మరియు ఆత్మల యొక్క ఉద్దేశపూర్వకమైన ఎంపికలు చరిత్రలో కార్యములు జరుగునట్లు చేస్తుంది అనే విషయమును సంబోధిస్తుంది. ఇప్పుడు, దేవునికి సమస్త విషయములు తెలుసు, మరియు ఈ భావనలో ఆయన దైవిక దృష్టికోణములో ఎలాంటి అనిశ్చితులు లేవు. అయితే దేవుని యొక్క సంకల్పశక్తి గల సృష్టముల యొక్క అనిశ్చితమైన ఎంపికలు చరిత్ర యొక్క దిశను శాసిస్తాయని లేఖనములు మరలా మరలా వక్కాణించుచున్నవి. ఆది. 2:17లో, నిషేధించబడిన ఫలమును తినుట ద్వారా అతడు మరణమును ఎదుర్కొంటాడని దేవుడు ఆదామును హెచ్చరించాడు. మరియు అతడు తీసుకొన్న అనిశ్చితిగల ఎంపిక చరిత్రలోని ప్రతి కోణము మీద ప్రభావం చూపింది. వాస్తవానికి, పాపము యొక్క శాపము నుండి నిత్య రక్షణను పొందుకొనుట కొరకు కూడా మానవ ఎంపిక ఎంతో కీలకమైయున్నది. రోమా. 10:9లో పౌలు చెప్పినట్లు, యేసు మన ప్రభువని ఒప్పు"*కుంటే*" మరియు దేవుడు ఆయనను మృతులలో నుండి లేపాడని "*నమ్మితే*" మనము రక్షించబడతాము.

వాస్తవానికి, ఏ సందర్భములోనైనా, రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యత మూడు కార్యముల యొక్క కలయికలో మాత్రమే కనిపిస్తుంది. చరిత్ర యొక్క దిశను రెండవ కారకాలు అవసరమైన విధముగా, స్వతంత్రముగా, మరియు అనిశ్చితిగా ప్రభావము చూపునట్లు దేవుడు చరిత్రను రచించుచున్నాడు.

దేవుని దైవకృతములో రెండవ కారకముల యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, దేవుడు మరియు రెండవ కారకముల మధ్య జరుగు సంకర్షణలను పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము. చరిత్ర కొరకు ఆయన యొక్క ప్రణాళికను నెరవేర్చుచుండగా ఆయన సృష్టించిన రెండవ కారకములను దేవుడు ఎలా ఉపయోగించగలడు? లేఖనములను సర్వే చేయుచుండగా ఏ పద్ధతులు వెలుగులోనికి వస్తాయి?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## దేవుడు మరియు రెండవ కారకములు

*వెస్ట్మి నిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* లోని ఐదవ అధ్యాయము యొక్క మూడవ పేరా ఈ ప్రశ్నకు ఎంతో ఉపయోగకరమైన జవాబునిస్తుంది. అక్కడ ఇలా చదువుతాము:

> దేవుడు ఆయన యొక్క సాధారణ దైవకృతములో, కొన్ని మాధ్యమములను ఉపయోగించుకుంటాడు, కాని ఆయన చిత్తానుసారంగా అవి లేకుండా, వాటిని మించి, లేక వాటికి విరోధముగా కూడా కార్యము చేయుటకు స్వతంత్రుడైయున్నాడు.

ఈ పేరాలోని ఆఖరి మాటను ఎక్కువగా ఉద్ఘాటించుట కష్టమవుతుంది. దేవుడు "ఆయన చిత్తానుసారంగా" రెండవ కారకములతో సంకర్షిస్తాడు. ఆయనకు నచ్చినది, నచ్చిన విధముగా, నచ్చిన సమయములో వాటి కొరకు ఆయన చేస్తాడు. రెండవ కారకములతో ఒక విధముగా లేక మరొక విధముగా పని చేయుటకు దేవుడు పరిమితులు కలిగిలేడు. అయినను, *కన్ఫెషన్* లోని ఈ భాగము దేవుని "సాధారణ దైవకృతము" మరియు రెండవ కారకములతో అసాధారణమైన రీతిలో పని చేయుటకు ఆయన "స్వతంత్రుడైయున్న" విషయము మధ్య ఒక ప్రాముఖ్యమైన వ్యత్యాసమును చూపుతుంది.

దేవుడు మరియు రెండవ కారకములను గమనించుట ద్వారా, ఈ వ్యత్యాసమును కొంత వరకు కనుగొనుటలో అది మనకు సహాయపడుతుంది. కాబట్టి, మొదట దేవుని సాధారణ దైవకృతమును చూద్దాము. తరువాత దేవుని అసాధారణమైన దైవకృతమును చూద్దాము. సాధారణ దైవకృతముతో ఆరంభించుదాము.

సాధారణ దైవకృతము. ఒక విధమైన సంకర్షణ రెండవ కారకములతో దేవుని యొక్క పాలుపంపులకు మాదిరిగా ఉన్నది. కన్ఫెషన్ తెలియజేయుచున్నట్లు, దేవుడు మాధ్యమములను ఉపయోగించుకుంటాడు. లేక మరొక మాటలో చెబితే, దేవుడు సాధారణముగా ఆయన సృజించిన రెండవ కారకముల ద్వారా పని చేస్తాడు.

దీనిని మనము దృశ్యమైన ప్రపంచములో సులభంగా చూడవచ్చు. దేవుడు చెట్లను ఎలా పోషిస్తాడు? సాధారణంగా, ఆయన మట్టిలో ఉన్న పోషకముల ద్వారా, నీరు మరియు సూర్య రశ్మి ద్వారా దీనిని చేస్తాడు. దేవుడు మానవులను ఎలా సజీవులుగా ఉంచుతాడు? సాధారణంగా, ఆయన ఆహారమును, ఆక్సిజన్ ను, నీటిని మొదలగువాటిని ఇస్తాడు. వాస్తవానికి, రెండవ కారకములను ఉపయోగించుకొనుట ద్వారా క్రీస్తు యొక్క రక్షణ కార్యమును కూడా దేవుడు లోకములో వ్యాపింపజేస్తాడని లేఖనములు స్పష్టము చేస్తున్నాయి. ప్రజలు క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చు సాధారణ మార్గమును రోమా. 10:14-15 ఏ విధంగా వర్ణిస్తుందో వినండి:

> వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? (రోమా 10:14-15).

కాని దేవుడు తన సాధారణ దైవకృతములో కేవలం దృశ్యమైన రెండవ కారకములను మాత్రమే ఉపయోగించడు. దేవుడు అదృశ్యమైన రెండవ కారకములను కూడా ఉపయోగించుకుంటాడని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనములు స్పష్టముగా తెలియజేయుచున్నవి: దేవదూతలు, దయ్యములు మరియు సాతాను కూడా. కీర్తనలు 103:20-21 వచనములో ఈ విధంగా వ్రాయబడియున్నది:

> **యెహోవా దూతలారా, ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి. యెహోవా సైన్యములారా, ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా, మీరందరు ఆయనను సన్నుతించుడి (కీర్తనలు 103:20-21).**

సృష్టితో ఆయన సంకర్షించుచుండగా దేవుడు సాధారణంగా దృశ్యమైన మరియు అదృశ్యమైన రెండవ కారకములను ఉపయోగించుకుంటాడను సత్యమునకు లెక్కలేనన్ని పరిణామములున్నాయి. కాని క్రమబద్ధ వేదాంతవేత్తలు దైవనిర్దుష్టతావాదం అను అంశము వైపు మళ్లుతారు: చెడు ఉనికిలో ఉన్న అభిప్రాయములో దేవుని మంచితనము విముక్తి పొందుట. రెండవ కారకముల ద్వారా దేవుడు తన ప్రణాళికను నెరవేర్చు విధానమును అర్థము చేసుకొనుట, ఆయన సృష్టిలో చెడు ఉనికిలో ఉండగా కూడా దేవుడు పరిశుద్ధుడుగాను మంచివానిగాను ఎలా ఉండగలడో అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడుతుంది. దేవుని సాధారణ దైవకృతము ఈ అంశము మీద కనీసం రెండు విధములుగా దృష్టిని పెడుతుంది.

మొదటి స్థానములో, దేవుడు సమస్త దుష్టత్వము మీద సార్వభౌమునిగా ఉన్నాడని లేఖనములు స్పష్టము చేస్తాయి. అది పూర్తిగా ఆయన ఆధీనంలో ఉన్నది. దేవుడు తన పరలోక సింహాసనము నుండి సాతానును పంపుతాడని యోబు 1:6-12 వంటి లేఖన భాగములు స్పష్టము చేస్తాయి. లూకా 22:31-32లో యేసు పేతురుకు వివరించినట్లు:

> **సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను (లూకా 22:31-32).**

ఇందు మూలముగానే, మత్తయి 6:13లో, ఈ విధముగా ప్రార్థించమని యేసు శిష్యులకు బోధించాడు:

> **మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము (మత్తయి 6:13).**

ఇక్కడ యేసు యొక్క మాటలు సూచించుచున్నట్లు, దేవుడు దుష్టుని నియంత్రించుచున్నాడు కాబట్టి దేవుడు మనలను దుష్టుని నుండి విడిపించాలని మనము ప్రార్థన చెయ్యాలి.

> **బైబిలులోని దైవిక శక్తుల యొక్క పలు కోణములను మనము అధ్యయనం చేసినప్పుడు, సాతాను రెండవ అత్యంత శక్తిమంతుడు అని మనము కనుగొంటాము. కాని, వాడు సర్వశక్తిగలవాడు, సర్వజ్ఞాని మరియు సర్వవ్యాపి కాదు అని తెలుసుకొనుట నాకు ఆదరణ కలిగిస్తుంది... వాడు దేవుడు వంటివాడు**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కాదు. వాడు దేవునికి భిన్నముగా ఉన్నాడు. దేవునికి సాతానుకు ఒకే విధమైన శక్తి నుండి ఒకరినొకరు గుద్దుకుంటూ పోట్లాడుకొనుచున్నారని ఇక్కడ అర్థము కాదు. కాని, సాతానుడు దేవుని యొక్క దరిదాపులలో కూడా లేడు... చాలా సార్లు వాడు విశ్వాసుల యొక్క ప్రార్థనల ద్వారా మరియు వాటి శక్తి ద్వారా, లేక విశ్వాసుల యొక్క ఐక్యత ద్వారా వాడు ఓటమి పాలవుతాడని మనము కనుగొంటాము — ఇవి సాతానుని జయించుటకు బైబిలు చూపు మార్గములు. మరియు వాడు కార్యములు చేయకుండా పరిశుద్ధాత్ముడు వానిని ఎదురిస్తాడు. కాబట్టి, అవును, వాడు శక్తిమంతుడే, కాని అనేక విధములుగా వాడు పరిమితులు గలవాడు, మరియు దేవుని శక్తి దరిదాపులకు కూడా ఏది రాలేదు.
>
> — డా. సుఖ్వంత్ ఎస్. భాటియా

మొదటి స్థానములో, దేవుడు దుష్టత్వము పైన సంపూర్ణ సార్వభౌమత్వము కలిగియున్నప్పటికీ, రెండవ స్థానంలో, దేవుడు ఎన్నడు కీడు *చెయ్యడని* దేవుని సాధారణ దైవకృతము తెలియజేస్తుంది. బదులుగా, శోధనలు చెడ్డవైన రెండవ కారకముల ద్వారా పరోక్షంగా వస్తాయి. యాకోబు 1:13 ఈ దృష్టికోణమును స్పష్టము చేయు విధానమును వినండి:

> దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడునేను "దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు" (యాకోబు 1:13).

మనకు శోధన వచ్చినప్పుడు దేవుని నిందించకూడదనుటకు యాకోబు ఇక్కడ రెండు కారణాలను ఇస్తున్నాడు గమనించండి. ఒక వైపు, దేవుడు మంచివాడు, మరియు దుష్టత్వము ఆయన మీద ఎలాంటి ప్రభావం చూపలేదు కాబట్టి, "దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు." మరొక వైపు, "[దేవుడు] ఎవనిని శోధింపడు." అక్షరార్థ అనువాదము గ్రీకులో స్పష్టముగా ఉన్నదానిని సరిగానే ఉద్ఘాటిస్తుంది. "దేవుడు స్వయంగా" *శోధింపనేరడు.* మరొక మాటలో, దేవుడు సూటిగా మనలను కీడు విషయమై శోధింపడు. బదులుగా ఆయన అప్రాకృతిక జీవులైన సాతాను మరియు వాని దయ్యముల ద్వారా దానిని చేస్తాడు. మరియు, 1:14లో కూడా యాకోబు చెబుతునట్టు, మానవ రెండవ కారకముల యొక్క దుష్ట అభిలాషల ద్వారా శోధన సఫలీకృతమవుతుంది. యాకోబు వ్రాస్తూ అంటాడు:

> ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును (యాకోబు 1:14).

మన సొంత దుష్ట అభిలాషల వలననే శోధనలు జయముపొందుచున్నాయి. తుదకు, రెండవ కారకములను దేవుడు సాధారణముగా ఉపయోగించుట దేవుడు చెడుతనము మీద సార్వభౌమునిగా ఉండి, కీడుకు కర్తగా ఎందుకు లేడో వివరిస్తుంది. సమస్త విషయములు ఆయన నిత్య ప్రణాళిక ఆధారంగా జరుగుచున్నను, దుష్టత్వము యొక్క బాధ్యత తమను సృజించిన వాని యొక్క ఆజ్ఞలకు ఎదురు తిరిగిన అప్రాకృతికమైన మరియు ప్రాకృతికమైన రెండవ కారకముల మీద ఉంటుంది.

తన సాధారణ దైవకృతములో రెండవ కారకములను దేవుడు ఉపయోగించుకొను విధానమును ఉద్ఘాటించుటతో పాటుగా, మనము దేవుని అసాధారణమైన దైవకృతమును కూడా ఉద్ఘాటించాలి.

అసాధారణమైన దైవకృతము. కన్ఫెషన్ యొక్క ఐదవ అధ్యాయము, మూడవ పేరా చెబుతున్నట్టు, దేవుడు "ఆయన చిత్తానుసారంగా [మాధ్యమములు] అవి లేకుండా, వాటిని మించి, లేక వాటికి విరోధముగా కూడా కార్యము చేయుటకు స్వతంత్రుడైయున్నాడు." ఫలితంగా, దేవుడు తన సృష్టిలో అసాధారణమైన రీతులలో, మరియు దైవిక కార్యములు, లేక అద్భుతములు అని మనము పిలచు వాటి ద్వారా పాలుపంచుకుంటాడని కన్ఫెషన్ సూచిస్తుంది. కొన్ని సార్లు రెండవ కారకముల యొక్క ఉపయోగం "లేకుండానే" ఆయన కార్యములను జరుగునట్లు చేస్తాడు. మరొక మాటలో, ఆయన చరిత్రలో కార్యములను సూటిగా చేస్తాడు. మరికొన్ని సార్లు, చరిత్రలో రెండవ కారకములకు "పైన" ఉన్న కార్యములను దేవుడు జరిగిస్తాడు. అనగా, ఆయన రెండవ కారకముల యొక్క సాధారణ ప్రభావములను మించి వెళ్తాడు. మరి కొన్ని సార్లు, దేవుడు రెండవ కారకములకు "వ్యతిరేకము"గా పని చేస్తాడు. మరొక మాటలో, కీడులో నుండి మేలును కలుగజేయుట ద్వారా దేవుడు రెండవ కారకముల యొక్క సాధారణ పరిణామములను తారుమారు చేస్తాడు.

అద్భుతమైన దైవకృతమునకు లేఖనములు అనేక ఉదాహరణలను ఇస్తాయి, ఇవి చరిత్రలో రెండవ కారకములు లేకుండా, వాటిని మించి, లేక వాటికి వ్యతిరేకముగా దేవుడు కార్యములు చేసిన సమయములు. పాత నిబంధనలో, ఈ అసాధారణమైన దైవకృత కార్యములు దేవుని ప్రతినిధులైన రాజులు, ప్రవక్తలు మరియు యాజకుల యొక్క అధికారమును నిరూపించుటకు చిహ్నములుగా రూపొందించబడ్డాయి. క్రొత్త నిబంధనలో, అసాధారణమైన దైవకృతము యేసు మరియు ఆయన మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తల యొక్క అధికారమునకు సాక్ష్యమిచ్చినది. అయితే అసామాన్యమైన లేక అసాధారణమైన దైవకృతములో, అవి దేవుని విశేష సేవకుల అధికారముతో దగ్గర సంబంధము లేనివిగా ఉన్నప్పుడు కూడా దేవుని ఆశీర్వాదములు మరియు తీర్పుల యొక్క ఇతర నాటకీయ ప్రదర్శనలు కూడా ఉన్నాయి.

మన రోజులలో కూడా, మనము ఊహించని విధములుగా కార్యములు చేయుటకు దేవుడు స్వతంత్రుడు. స్పష్టముగా, మనము లోకమును పరీక్షించినప్పుడు, దేవుని సాధారణ దైవకృతమును ప్రతి మలుపులో చూస్తాము. మన జీవితములలోని ప్రతి దినమున ఆయన రెండవ కారకములను ఉపయోగించు విధానములను బట్టి మనము కృతజ్ఞులమైయుండాలి. కాని అదే సమయములో, క్రీస్తు యొక్క నమ్మకమైన అనుచరులుదేవుని యొక్క అసాధారణమైన దైవకృతమును అనుభవించుటకు కూడా సిద్ధముగా ఉండాలి. దేవుడు సాధారణంగా మన జీవితములలో ఉపయోగించుకొను రెండవ కారకములు విఫలమైనప్పుడు, శతాబ్దములుగా ఆయనకు నమ్మకస్తులైయుండిన ప్రజలు చేసిన విధముగానే మనము దేవుని వైపు తిరగాలి. చరిత్రలో ఆయన యొక్క అసాధారణమైన కార్యముల కొరకు మనము ఆయనను పిలవాలి, ఎదుకంటే ఆయన ఎల్లప్పుడు సృష్టిలోని ప్రతి కోణము లేకుండా, వాటిని మించి మరియు వ్యతిరేకముగా కూడా కార్యము చేయుటకు స్వతంత్రుడు. ఆయన ఎదుట ఏదియు నిలువలేదు.

# ముగింపు

"దేవుని ప్రణాళిక మరియు కార్యములు" అను ఈ పాఠంలో, బైబిలు దృక్పథములు మరియు వేదాంతశాస్త్ర స్థానముల నుండి క్రమబద్ధ వేదాంతశాస్త్రము దేవుని ప్రణాళికతో ఎలా వ్యవహరించిందో మనము చూశాము. దేవునికి ఒక సర్వమును కలిగిన, నిత్యమైన మరియు విఫలము కాని ప్రణాళిక ఉన్నది మరియు దాని ద్వారా ఆయన చరిత్రను శాసిస్తాడు. అయితే ఆయన తన సృష్టితో అడుగడుగున పాలుపంచుకొనుచు అనేక పరిమితమైన, తాత్కాలికమైన మరియు మార్పు చెందు ప్రణాళికలను కూడా చేస్తాడు. మరియు, సృష్టిలోను దైవకృతములోని దేవుని కార్యములను క్రమబద్ధ వేదాంతవేత్తలు ఏ విధముగా సంబోధిస్తారో కూడా మనము చూశాము. దేవుడు తన సాధారణమైన మరియు అసాధారణమైన దైవకృతము ద్వారా సృష్టిలోని దృశ్యమైన మరియు అదృశ్యమైన కోణములనన్నిటిని చేశాడు, తద్వారా అవి ఆయన చిత్తమును నెరవేర్చి ఆయనకు నిత్య మహిమను తేవాలని కోరాడు.

దేవుని ప్రణాళిక మరియు కార్యములను గూర్చి అధ్యయనం చేయుచుండగా అనేక రకముల బైబిలు బోధనలను క్రమపరచుటకు సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతవేత్తలు అనేక ఉపయోగకరమైన మార్గములను అందించారు. అయితే దీనిని మించి, ఈ పాఠంలో ఈ అంశములను గూర్చి మనము నేర్చుకున్న విషయములు, మన అనుదిన జీవితము కొరకు ఎంతో అమూల్యమైన అభ్యాసిక మార్గదర్శకమును మీకు నాకు అందిస్తాయి. మనము ఈ పతనమైన లోకములో దేవుని ఆశీర్వాదముల యొక్క అద్భుతములను అనుభవించినా లేక శోధనలను అనుభవించినా, దేవుని ప్రణాళిక మరియు ఆయన కార్యములను గూర్చి లేఖనములు బోధించుచున్న విషయములు క్రీస్తు కొరకు మరియు ఆయన రాజ్యము కొరకు నమ్మకమైన సేవ చేయుటకు మనలను బలపరుస్తాయి మరియు పురికొల్పుతాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.